# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

సోమవారం 21, ఆగస్టు 2023 | 16 పేజీలు





2లో...

### ఉద్యమకారులను మరిచిన

# కేసీఆర్ సర్కార్

**బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ బండి సంజయ్‌కుమార్**

**తెలంగాణ ఉద్యమకారులను కలిసిన బండి**

**రామకృష్ణకాలనీలో హైమాస్ట్ లైట్స్ ప్రారంభించిన ఎంపీ**

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారులను ఎన్నడో మర్చిపోయారని బీజేపీ జాతీయ కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌మార్‌అన్నారు. కేసీర్ చుట్టూ ఉన్న వారంతా తెలంగాణ ద్రోహులేనని చెప్పారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతొందన్నారు. ఎన్నికలోస్తుండటంతో ఉద్యమకారులను దువ్వే పనిలో పడ్డారని.. మరోసారి కేసీఆర్ చేతిలో మోసపోవద్దని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల జాబితాను అతి త్వరలోనే పార్టీ ప్రకటిస్తుందని చెప్పారు. ఆదివారం మధ్యాహ్నం మానకొండూర్ నియోజక వర్గంలోని తిమ్మాపూర్‌లో తెలంగాణ ఉద్యమకారులను బండి సంజయ్ కలిశారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

### ముసురుకుంటున్న

# సీజనల్ వ్యాధులు

**డెంగీ, మలేరియా, సాధారణ జ్వరాలు ప్రబలే అవకాశం**

**పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి అంటున్న వైద్యులు**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** వానాకాలం ఆరంభంలో దోమల వలన వేలాది మంది సీజనల్ జ్వరాల బారినపడి ప్రాణాలు సైతం కోల్పోతున్న పరిస్థితి. అనాఫిలిస్, క్యూలెక్స్, ఎడిస్, మన్సోనియా, ఆర్మిజరిస్ అనే ఐదు రకాల దోమల వల్లనే ఎక్కువగా జ్వరాల బారిన పడుతున్నారు. ఆర్మిజరిస్ దోమల వలన వచ్చే జబ్బులు 90శాతం ప్రాణాంతకం కావు. కానీ మిగిలినవాటి వలన మనిషి ప్రాణాలకు ప్రమాదం ఉంటుంది. ఈ దోమలు కుట్టడం వలన మలేరియా, ఫైలేరియా, డెంగీ, చికున్‌గున్య, చిన్న పిల్లలకు మెదడువాపు వంటి అంటువ్యాధులు వస్తాయి. ఈ దోమలు ఇంటి పరిసర ప్రాంతాల్లో నిలిచి ఉండే నీటిలో గుడ్లు పెడతాయి. ఆ గుడ్లు 8 రోజులలో పిల్లలుగా మారతాయి. నీరు నిల్వ లేకుండా చూసు కుంటే దోమల వ్యాప్తిని అరికట్టవచ్చు.

2 లో..



### ఉద్యోగుల పేరుతో సోషల్ మీడియా వేదికగా

# సైబర్ మోసాలు

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**దేశ వ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర సైబర్ నిందితులు అరెస్టు**



2లో...

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ఉద్యోగల పేరుతో సోషల్ మీడియా వేదికగా సైబర్ మోసాలు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. ఆదివారం సైబర్ నేరాలకు పాలుపడుతన్న అంతరాష్ట్ర సైబర్ నిందుతులు అరెస్ట్ వివరాలను జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ వెల్లడించారు.

### బీసీ బంధు రూ. లక్ష సాయం

# అనర్హులకేనా?

**2019, 2023లో ఒకే కుటుంబానికే మళ్ళీ బీసీ బంధు?**

**మండల పరిషత్ అధికారుల కనుసన్నల్లోనే జాబితా సిద్ధమా?**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** ఆగమేఘాల మీద రెండు రోజులు మాత్రమే గడువు అంటూ బీసీ బంధు లక్ష సాయం దరఖాస్తులు కేవలం సోషల్ మీడియాలో వచ్చిన ప్రకటనల ఆధారంగా మండల పరిషత్‌లో సిబ్బంది తీసుకున్నారు. దరఖాస్తులు తీసుకోవటానికి అధికారిక ప్రకటన రానప్పటికీ మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తులు తీసుకున్నారు.

2 లో..

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని, ఈటెల రాజేందర్‌లను కలిసిన రవీందర్‌రెడ్డి



16లో...

# ఉద్యమకారులను మరిచిన కేసీఆర్ సర్కార్





**మొదటి పేజి తురువాయి..**

అనంతరం పార్టీ జిల్లా అద్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి రాష్ట్ర నాయకులు దరువు ఎల్లన్న ,సొల్లు అజయ్ వర్మ గడ్డం నాగరాజుతో కలిసి తిమ్మాపూర్‌లోని రామకృష్ణ కాలనీలో రూ.9లక్షల యంపీనిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంబించారు. చిన్నారులతో కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా స్దానికులు డోలు వాయిద్యాలతో సంజయ్ కు స్వాగతం పలికారు. వారితో కలిసి డప్పు కొట్టిన బండి సంజయ్ అంతకు ముందు విలేకరులతో మాట్లాడతూ సీఎం కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారులను, అమరులను ఎప్పుడో మరిచిపోయిండు. అధికారం కోసం అవసరమైనప్పుడు మాత్రమే అమరవీరులకు జోహార్లు అంటాడూ ఆతర్వాత వాళ్ళ ఊసేత్తడు,ఉద్యమకారుల వల్ల తెలంగాణ వస్తే అదికారం అనుభవిస్తున్న కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ చేసి తెలంగాణ పదాన్ని తొలగించేసిండు మహారాష్ట్ర పోయి పోఈ చేస్తే డిపాజిట్లు కూడారాలే కేసీఆర్ కుటుంబానికి అహంరారం ఎక్కువైంది.ప్రజలు అన్ని గమనిస్తున్నరు. తెలంగాణను వ్యతిరేకించిన యంఐయం పార్టీని సంకనేసుకున్నడు.కేసీఆర్ లెఫ్ట్ రైట్ ఉన్నోల్లంతా ఉద్యమద్రోహులే.తెలంగాణలో ప్రజలపాలన వస్తుందనుకొంటే కేసీఆర్ కుటుంబ పాలనతో దివాల తీయించుండు.నీళ్ళు నిధులు నియమాకాలని కేసీఆర్ కుటుంబానికే తప్ప ప్రజలకు ఒరిగిందేమి లేదు.కేసీఆర్ హరిశ్ రావు ఏ ప్రాంతానికి పోయిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో మీ కాళ్ళు కడుగుతామని చెపుతున్నారు.కాని ఆ నీళ్ళన్ని ఫామ్ హౌజ్‌కే పోతున్నాయి.కాళేశ్వరంతో రాష్ట్రంలో ఎంతమంది కాళ్లు తడిపారో,ఎన్ని ఎకరాలకు నీళ్ళు యిచ్చారో చెప్పాలి.రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుంద.ప్రశ్నిస్తే అరెస్టులు చేసున్నరు.ఉద్యోగులు ,నిరుద్యోగులు రైతులు సహా అన్నివర్గాలు కేసీఆర్ పాలనపై విసిగి రొడ్డెక్కుతున్నారు.భయపెట్టెందుకు పోలీసులను ఉపయోగించుకొని అరెస్టులు చేయిస్తూ లాఠీచార్జీ చేయిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నరు.ఓట్లేయకుండా మీ సంగతి చూస్తామని బెదిరించే స్దితికి వచ్చారు.ప్రజలు అన్ని గమనిస్తూన్నారు. ఉద్యమకారులారా... ఎన్నికలొస్తున్నయ్.ఈ సారి కేసీఆర్ చేతిలో మోసపోవద్దు అలెర్టుగా ఉంటూ ప్రజల్లోకి వెల్లండి.బిజేపీ తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటుంది.విలేకరులడిగిన ప్రశ్నలకు సమాదానం..అసెంబ్లి ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్యర్దుల జాబితాను అతి త్వరలోనే బిజేపీ ప్రకటిస్తుంది,పార్టీ పార్లమెంటరీ బోర్డు సమావేశమై అభ్యర్దుల ఎంపికపై నిర్ణయం తీసుకుంటుందని,మాది కేసీఆర్ లెక్క ఏక్ నిరంజన్ పార్టీ కాదు.నేను అసేంబ్లీకి పోటీ చేయాలా? పార్లమెంట్‌కు పోటీ చేయాలా? ఎక్కడ పోటీ చేయాలి అనే విషయంపై హైకమాండ్ నిర్ణయిస్తుంది.పార్టీ నిరణయమే శిరోధార్యం.లిక్కర్ కేసులో కవితను అరెస్టు చేస్తారా లేదా? అనే అంశాన్ని సీబిఐ ,ఈడీ సంస్దలు చూసుకుంటాయి.అవి స్వతంత్ర సంస్దలు.దొరికిన ఆదారాలను బట్టి చర్యలుంటాయి అందులో జోక్యం చేసుకోబోం. బిజేపీ సిద్దాంతాలు,మోదీ విదానాలు నచ్చి పార్టీలోకి వచ్చే వాళ్ళను చేర్చుకుంటాం.మానకొండూర్ సహాతెలంగాణలో మోదని బూతులు తిట్టినోళ్ళను బిజేపిని బదునాం చేసినోల్లను పార్టీలోకి రానయ్యబోమన్నారు బిజేపి.తిమ్మాపూర్ మండల సీనీయర్ కార్యకర్త తమ్మిశెట్టి మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన బండి సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారీ,జిల్లా అద్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి,ముత్యాల జగన్ రెడ్డి,పబ్బ తిరుపతి,బూట్ల శ్రీనివాస్‌తదితరులు పాల్గోన్నారు.

# సీజనల్ వ్యాధులతో తస్మాత్ జాగ్రత్త

**మొదటి పేజీ తరువాయి**

**సాధారణ జ్వరం, జలుబు...** సీజన్ మార్పుతో పెరిగే సూక్ష్మ క్రిముల వలన వైరల్ జ్వరాలు వ్యాప్తి చెందుతాయి. గాలి, నీటి ద్వారా మానవ శరీరంలోకి సూక్ష్మ జీవులు ప్రవేశిస్తాయి. వైరస్ రకాన్ని బట్టి జ్వరం ఉంటుంది. వైరల్ జ్వరం 3నుంచి వారం రోజుల వరకు ఉంటుంది. రుతుపవనాల రాకతో వర్షాలు జోరందుకునా న్నయి. కొన్ని ప్రాంతాలలో భారీ వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అయితే రోజుల తరబడి నీరు నిల్వ ఉండేచోట దోమలు, సూక్ష్మ క్రి ములు వృద్ధి చెంది వ్యాధులకు కారకాలుగా మారే అవకాశముంది. ప్రధానంగా దోమలవ్యాప్తితో 5 రకాల వ్యాధులతోపాటు వైరల్ ఫీవర్స్ విజృంభిస్తాయి. ఈ క్రమంలో వానాకాలంలో అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలు, వ్యక్తిగత శుభ్రత పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. వర్షాకాలంలో వ్యాప్తి చెందే వ్యాధులు, లక్షణాలపై అవగాహన కలిగి ఉండి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటే వాటి బారి నుంచి సులువుగా బయటపడవచ్చని పేర్కొంటున్నారు.

**టైఫాయిడ్..** వర్షాకాలంలో టైఫాయిడ్ కేసులు పెరిగే అవకాశం ఉంది. ఇది సాల్మోనెల్లా టైపీ బ్యాక్టిరియా వల్ల వస్తుంది. కలుషిత ఆహారం, నీరు తీసుకోవడం వలన ఈ వ్యాది సోకుతుంది. చికున్‌గున్యా...చికున్ గున్యా ఎడిస్ అనే దోమ వలన వస్తుంది. తలనొప్పి, వాంతులు, వికారంతోపాటు హఠాత్‌గా జ్వరం రావడం దీని లక్షణాలు. కీళ్ల నొప్పులు తీవ్రంగా ఉంటాయి. జ్వరం తగ్గినా ఈ నొప్పులు ఎక్కువ కాలంఉంటాయి. చికున్‌గున్యా సోకితే మొదటి రెండు, మూడురోజులు జ్వరం ఎక్కువగా ఉంటుంది. ఎడిస్ దోమలు ఇంటి పరిసర ప్రాంతాల్లో పడవేసిన పాత్రలు, ప్లాస్టిక్ వస్తువులు, పూలకుండీలు, డ్రమ్ములు, టైర్లు, ఎయిర్ కండిషన్లు, చెట్టుతొర్రల్లో ఎక్కువగా ఉంటాయి.

**మలేరియా..** రోగగ్రస్తమైన ఆడ అనాఫిలిస్ దోమ కుట్టడం వలన మలేరియా సోకుతుంది. మలేరియా రోగిని దోమ కుట్టి రక్తం పీల్చినపుడు రోగకారకమైన పరాన్నజీవి దాని కడుపులోకి ప్రవేశించి పెరుగుతుంది. ఆ దోమ మరో వ్యక్తిని కుట్టినపుడు పరాన్నజీవి ఆ వ్యక్తి రక్తంలోకి చేరి వ్యాధి సంక్రమింపజేస్తుంది. మలేరియా 4రకాలుగా ఉంటుంది.

**డెంగ్యూ..** పగలు కుట్టే ఎడిస్ దోమల ద్వారా డెంగ్యు వస్తుంది. ఇది సాధారణ వైరస్ జ్వరం. వైరల్ ఫీవర్ మాదిరిగా అకస్మాత్తుగా జ ్వరం వస్తుంది. తగ్గినట్లు అనిపించి వారం పదిరోజుల్లో మళ్లీ తిరగబడుతుంది. తలనొప్పి, ఒంటినొప్పులు, కీళ్లనొప్పులు తీవ్రంగా ఉంటాయి. ఒక్కొక్కసారి శరీర అంతర్భాగాల్లో రక్తస్రావం కలగడం వలన కాళ్లు, చేతులు, ముఖం, వీపు, ఉదరభాగాల చర్మంపై ఎర్రగా కందినట్లు చిన్న చిన్న మెటిమలు కనిపిస్తాయి. కండ్లనొప్పి, శరీరంపై చిన్న చిన్న దద్దుర్లు, జ్వరం లక్షణాలు ఉంటాయి. ఈ వైరస్ మనిషి రక్తంలోని తెల్ల రక్తకణాలను తింటుంది. దీంతో రక్ ్తకణాలు తగ్గి ప్రాణాలకు ప్రమాదం కలుగుతుంది.

**హెపటైటిస్ ఏ...** వర్షాకాలంలో హెపటైటిస్ ఏ(కామెర్లు) వ్యాధి ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. ఇది కాలేయ కణాల్లో సంక్రమణ వలన కలుగుతుంది. ఈ వ్యాధికారక సూక్ష్మక్రిములు కలుషితమైన ఆహారపదార్థాలు, తాగునీటిలో కలిసి మనిషి శరీరంలోకి ప్రవేశిస్తాయి. కాలేయ వ్యాధికారణంగా రక్తంలో బిలిరుబిన్ పరిమాణం పెరుగుతుంది. దీని కారణంగా శరీర భాగాలు పసుపురంగులోకి మారుతాయి.

**ఫైలేరియా..** ఫైలేరియా (బోదకాలు) వ్యాధి కూ ్యలెక్స్ దోమ ద్వారా వ్యాప్తి చెంది ఎవరికైనా సోకే ప్రమాదముంటుంది. తరుచువచ్చే జ్వరం, చంకలు, గజ ్జల్లో బిల్లలు కట ్టడం, వెదురుపాముతో మొదలై క్రమేణా అవయవాల వాపునకు దారి తీస్తుంది. ప్రత్యేకించి కాళ్లు, చేతులు, స్థనాలు, వరిబీజం, బుడ్డ, జ్ఞానేంద్రియాలు పాడవడ ం ఈ వ్యాధి ముఖ్య లక్షణాలు. ఈ వ్యాధి ఎలాంటి పరిణామాలకు దారి తీయనప్పటికీ వ్యాధిగ్రస్తుల మానసిక వ్యథ, శారీరక ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయి. ఈ వ్యాధికారక క్రిమి శరీరంలోకి ప్రవేశించిన కొన్ని సంవత్సరాలకు లక్షణాలు బయటపడుతాయి. దీని నియంత్రణకు సంవత్సరానికి ఒక మోతాదు డిఈసి, ఆల్బండజోల్ మాత్రలు వేసుకోవాలి. జిల్లాలో 6,835మంది బోదకాల వా ్యధిగ్రస్తులు ఉన్నారు. అందులో సూర్యపేట జిల్లాలోనే అధికం.

**మెదడువాపు ...** మెదడువాపు వా ్యధి కూ ్యలెక్ ్స అనే దోమ కుట్టడం వలన వస్తుంది. ఈ వా ్యధి జపనీస్ ఎన్‌సెఫలైటిస్ వైరస్ ద్వా రా వ్యాపిస్తుంది. ఇది ఎక్కువగా అకో ్టబర్, నవంబర్ మాసాల్లో 4నుంచి 12 సంవత్సరాలలోపు పిల్లల్లో వస్తుంది. ఈ వ్యాధి చిన్న పిల్లలకు ప్రాణాంతకం.

**సీజనల్ వ్యాధుల నివారణకు జాగ్రత్తలు..**

- భోజనం చేసే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకోవాలి.
- నిల్వపదార్థాలు, బయటి ఆహారం తినరాదు.
- తాజా పండ్లు తీసుకోవాలి
- పండ్లరసం, కొబ్బరినీళ్లు, సూప్ వంటివి తీసుకోవడం మంచిది.
- కాచి చల్లార్చిన నీటిని తాగాలి. ఆహారపదార్థాలపై మూతలుపెట్టాలి.
- వర్షంలో తడవకూడదు, తడిసిన బట్టల్లో ఎక్కువసేపు ఉండకూడదు.
- ఇండ్లను శుభ్రంగా ఉంచుకోవాలి. ఇంటి పరిసరాల్లో కొబ్బరిబోండాలు, పాతటైర్లు, ఖాళీ డబ్బాల్లో నీరు నిల్వ ఉంచకుండా చూసుకోవాలి.
- నీళ్ల ట్యాంకులపై మూతలు సరిగా పెట్ ్టాలి
- ఎయిర్ కూలర్లు, ఎయిర్ కండిషనర్లు, పూలకుండీలలో నీరు తరుచుగా మారా ్చలి.

# ఉద్యోగల పేరుతో సోషల్ మీడియా వేదికగా సైబర్ మోసాలు



**మొదటి పేజి తురువాయి..**

ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ అమాయక ప్రజలను మోసం చేసి అధిక డబ్బులు సంపాదించాలనే దురాశతో రామ్ గోపాల్ పేపర్ ప్రకటనల ద్వారా స్టాఫ్ నర్సు,ల్యాబ్ టెక్నిషీయన్స్,పార్మసీస్ట్స్ కావాలని పెక్ మొయిల్ ఐడి తయారు చేసుకొని పంపించగా కొంత మంది నిరుద్యోగ యువతి,యువకులు వారి యొక్క పూర్తి బయోడెటాని పంపంచే వారు.మీకు ఇంటర్వ్యూ చేయబడుతుందని సోంతంగా తయారు చేసిన నకిలీ అపాయింట్ మెంట్ జాబ్ లెటర్ తన ఫెక్ మొయిల్ ద్వారా పంపడంతో నిరుద్యోగ యువత మాటలు నమ్మి డబ్బులు పంపించడం జరిగిందన్నారు. శ్రీకాకుళం జిల్లా చెందిన రామ్‌గోపాల్ రాజానగరం రాజమండ్రి రూరల్ తూర్పు గోదవరి జిల్లా నందు ఉంటున్నడని అన్నారు.యువతను 500000 రూపాయలు పంపించాలని యువతకు ఫేక్ లేటర్‌లతో మోసం చేయడం జరిగిందన్నారు. నిందుతుల మీద దేశ వ్యాప్తంగా 1351 తెలంగాణ రాష్ట్రంలో 257 ఫిర్యాదులు రాగా దేశా వ్యాప్తంగా 65 కేసులు నమోదు 12 కేసులలో జైలు శిక్ష పడడం జరిగిందన్నారు.ఈ కేసు ఛేదించిన రాజన్న సిరిసిల్ల సైబర్ క్రైమం ఆర్ఎస్ఐ జునైద్ రాజాతిరుమలేష్, వేములవాడ టౌన్ రమేష్, రజినికాంత్‌లను ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. క్యాష్ రివార్డ్స్ అందజేశారు.ఈ సమావేశంలో టౌన్ సిఐ కరుణాకర్, ఎస్ఐలు జునైద్, రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ బంధు రూ. లక్ష సాయం

# అనర్హులకేనా?

**మొదటి పేజి తురువాయి..**

గడువు ముగిసిందని, అప్పటి వరకు వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితా పంపించామన్నారు. ఇట్టి అర్హులను ఎంపిక చేసే క్రమంలో మండలంలోని ఓ గ్రామంలో 2019 సంవత్సరంలో బీసీ కార్పోరేషన్ ద్వారా ఆర్థిక రుణం 50,000, చెక్కు నెంబర్ 679204 (31/01/2019) పొందిన ఇదే కుటుంబానికి మళ్ళీ 2023 బీసీ బంధు 1,00,000 సాయం కూడా అధికారులు అందించారు. అప్పుడు భర్త పేరు మీద బీసీ కార్పోరేషన్ 50,000, ఇప్పుడు తాజాగా భార్య పేరు మీద బీసీ బంధు రూ: 1,00,000 సాయం అందించారని అర్హులై బీసీ బంధు రుణ సాయం అందని బాధితులు ప్రభాతవార్తతో ఆరోపిస్తున్నారు. ధరఖాస్తు సమర్పించే సమయంలో ఆదాయం సర్టిఫికేట్ తీసుకోవాలంటే స్థానిక రేషన్ కార్డు తప్పనిసరి అనే రెవెన్యు అధికారులు ఇక్కడ మాత్రం రేషన్ కార్డులో ధరఖాస్తు దారు పేరు రేషన్‌కార్డులో లేకున్నప్పటికి ఆదాయం సర్టిఫికేట్ జారీ చేశారు. ఇంకా ఇతర గ్రామాల్లో అర్హులైన వారికి కూడా లక్ష సాయం అందలేదని, ఓ గ్రామంలో వికలాంగుడైన కులవృత్తి జీవనాధారంగా జీవిస్తున్న వ్యక్తికి ఇవ్వకుండా గ్రామంతో సంవత్సరాల పాటు సంబంధం లేని వ్యక్తికి సాయం లక్ష ఇచ్చారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

**మండల అభివృద్ధి అధికారి బీసీ బంధుపై ఎటువంటి సమాచారం ఇవ్వలేదు...**

ఇట్టి ప్రక్రియలో ధరఖాస్తుల నుండి చెక్కుల పంపిణీ వరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎటువంటి వివరాలు ఇవ్వకుండా దాటవేయడంపై సర్వత్రా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని, బీసీ బంధు జాబితా ఇవ్వటంలో ఎన్నిసార్లు అడిగినా ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారని, మండల పరిషత్ అధికారుల ప్రమేయం లేకుండానే జాబితా ఎలా తయారుకాబడిందని ? భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు దుడ్డెల లక్ష్మీనారాయణ ఆరోపిస్తు, ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అనర్హులకు ఇచ్చిన లక్ష సాయాన్ని వెనక్కి తెప్పించి అర్హులైన పేద వారికి అందించాలని దుడ్డెల లక్ష్మీనారాయణ కోరుతున్నారు.

## ట్రాఫిక్ ఇన్స్పెక్టర్‌ను కలిసిన ఆటో ట్రాలీ యూనియన్

**వరంగల్ క్రైం ఆగష్టు 20 ప్రభాతవార్త:**

వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్‌గా ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆదివారం తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జరుపుల వీరస్వామి ఆధ్వర్యంలో కలిసి శాలువతో సత్కరిం చి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కుడికాల సురేష్, కె.అశోక్ కె.నరేందర్ వి.రమేష్, ఎం.నరేష్, వి.నాగరాజు, ఎం.కరుణాకర్ టి.రాజు ఎస్.సదానందం, కె.రాజేందర్, వినోద్ ఎం.శ్రీను ఎండి.నిజాం వి.శ్రీకాంత్ జి.సుధాకర్,జి.నితీన్ పాల్గొన్నారు.

# ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలిపై దొంగల దాడి

**- 40తులాల వెండి,6తులాల బంగారం దోపీడి - సంచనలం సృష్టించిన దొంగతనం**

మంథని - ప్రభాతవార్త





మంథని పట్టణంలో గతకొంతకాలంగా జరుగుతున్న దొంగతనాలు ఇంట్లో ఎవరూలేనిది చూసి దొంగలు వారి పని వారు కానిచ్చేవారు కాని నేడు మంథని పట్టణంలో ఇంట్లో ఉన్న వృద్ధ మహిళపైన దొంగలు దాడిచేసి ఒంటిపైన ఉన్న ఇంట్లో బంగారం వెండి నగలను దోచుకెళ్లిన సంఘటన ఆదివారం మంథని ప్రాంతంలో సంచలనం రేపింది. వివరాలు ఈవిధంగా ఉన్నాయి మంథని పట్టణంలోని రావులచెరువు కట్టవీధి చివరిలో ఉన్న ఇంటిలో పాపిట్ల సంతోష్ అతని తల్లి జయప్రద వృద్ధురాలితోకలిసి ఉండగా ఈనెల 18న సంతోష్ హైదరాబాద్‌కు వెళ్లాడు. కాగా ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధమహిళను గమనించిన అగంతకులు ఇంట్లోకి ప్రవేశించి వృద్ధురాలిపైన విచక్షణ రాహిత్యంగా దాడిచేసి గొంతునులుమి కిందపడేశారు. తరువాత వృద్ధురాలి ఒంటిపైన ఉన్న చెవికమ్మలు, చేతి ఉంగరాలు, మెడలోని బంగారు గొలుసుతో పాటు బీరువాను పగులగొట్టి దానిలో ఉన్న 40 తులాల వెండిని ఎత్తుకెళ్లారు. కాగా ఊరికి వెళ్లిన వృద్ధురాలికొడుకు సంతోష్ తిరిగి ఇంటికి వచ్చిచూసే వరకు తల్లి అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని చూసి వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. కాగా గాయపడిన మహిళకు వైద్యచికిత్స చేయించారు. పాపిట్ల సంతోష్ ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. కాగా ఈ సంఘటన మంథని పట్టణంలో సంచలనం సృష్టించింది.

# బిఆర్ఎస్‌లో ఆటో యూనియన్ సభ్యుల చేరిక

**- తెలంగాణకు శనిలా కాంగ్రెస్: ఎమ్మెల్యే**

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని బస్టాండ్ విఘ్నరాజా ఆటో యూనియన్ నూతన కార్యవర్గ అధ్యక్షుడు కాదర్ల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, సభ్యులు షరీఫ్, శంకర్, ముత్యాల లక్ష్మి రాజం, శ్యాంసుందర్, ముత్యం, జలీల్, రాజన్న, మల్లయ్య, రాజు, మల్లేష్, దేవేందర్, రాజేష్, అశోక్, రాజశేఖర్, రాయలింగు, శ్రీనివాస్, సమ్మయ్య, కోటేశ్వర్, మల్లేష్, అజ్మత్, ప్రభాకర్, రామక్రిష్ణతోపాటు వంద మంది బిఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధికి కాంగ్రెస్ శనిలా దాపురించిందని అన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అభివృద్ధికి నోచుకోలేదని, ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తరువాత సిఎం కెసిఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని అన్నారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, చేరికల కమిటీ సభ్యులు భాషా, కార్పొరేటర్లు సాగంటి శంకర్, బాలరాజ్‌కుమార్, కలువల సంజీవ్, గంగ శ్రీనివాస్, దొమ్మేటి



వాసు, పిల్లి రమేష్, మీర్ ఫయాజ్, అలీ, శివ, స్వామి తదితరులున్నారు.

# దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు**

మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 20 :



దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు అన్నారు. ఆదివారం మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామంలో పెద్దమ్మతల్లి దేవాలయం నిర్మాణానికి డిఎమ్ఎఫ్‌టి నిధుల ద్వారా 4.60లక్షల నిధులు మంజూరు అయ్యాయి. దేవాలయంలో జివి. రామకృష్ణారావు పూజలు చేసి నిర్మాణం పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ పార్టీ ఏనాడు ప్రజల సంక్షేమం కోసం దేవాలయాల అభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాలకు, మతాలకు అతీతంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతిపల్లెను అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాటుపడుతున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు ప్రజలు మరోసారి మద్దతు తెలిపి అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, ఎంపీటీసీ ఎనవేణి రామాంజనేయులు, మానకొండూర్ సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, ఉపసర్పంచ్ భేతి రాజయ్య, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ కూన శంకర్, మాజీ ఉపసర్పంచ్ అనవేని కుమార్, కూన రమేష్, కూన ప్రశాంత్, బొజ్జ శేఖర్, కంకణాల సంపత్, అనవేని లక్ష్మినర్సు, పిట్టల సత్తయ్య, తాళ్ల రాజు, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ 12వ వార్డు ఉప్పరిపేట్‌లో జిఆర్ బాక్స్ క్రికెట్,ఈట్ అండ్ ప్లేను ప్రారంభించి,కాసేపు సరదాగా క్రికెట్ ఆడిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత,మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్.

# ఘనంగా రాజీవ్ జయంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రధానిగా ఆయన దేశానికి చేసిన సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు పాపగారి రాజుగౌడ్, ఒరుగంటి నర్సింలు, లచ్చయ్య, ఏదుల్, అల్లెని వెంకటరావు, గుడికాడి కుమార్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## వృద్ధ దంపతుల ఆత్మహత్య

**- చందుర్తి మండలంలో విషాదం**

**- ఆస్తి తగాదాలే కారణమా**

చందుర్తి, ప్రభాతవార్త.





చందుర్తి మం డలం అశిరెడ్డిపల్లె అనుబంధ గ్రామం గొల్లపల్లిలో విషా దం చోటు చేసు కుంది. వృద్ధ దంపతులు కనిక రపు దేవయ్య (70), లక్ష్మినర్స వ్వ పురుగుల మం దు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. స్థానికుల కథనం ప్రకారం గతేడాది నుంచి ఈ దంపతులకు కొడుకులకు మధ్య ఆస్తి తగాదాలు జరుగు తున్నాయి. దీంతో కుమారుడు, కోడలు ఇంట్లోని కుల దైవ విగ్రహాన్ని ఇంటి నుంచి బయటకు తీసివేస్తా మని అనడంతో మనస్థాపానికి గురయ్యారు. ఇవన్నీ చూస్తు తామింకా బతకలేమని ఆత్మహత్య చేసుకున్నారని చెబుతున్నారు. శనివారం రాత్రి ఇరువురు పురుగుల మందు సేవించడంతో ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. ఇద్దరు వృద్ధ దంపతులు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడటంతో చందుర్తి మండలంలో విషాదం నింపింది. సంఘటన స్థలానికి చందుర్తి పోలీసులు చేరుకొని మృతదేహాలను పోస్టు మార్టంకు తరలించి, విచారణ చేపడుతున్నారు.

## ఏటీఎంలో దోచుకోవడానికి విఫలయత్నం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ఎస్‌బిఐ బ్యాంకులోని ఏటీఎం ను పగల గొట్టి దోసుకోవడానికి ప్రయ త్నం చేసిన దొంగలు, ఏటీఎంలో ధ్వం సం చేసి దోచుకునేందుకు విఫల యత్నం చేశారు. ఏటీఎం తెర్చుక పోవడంతో దుండగులు పరార య్యారు. ఏటీఎం నిర్వాహకులు డబ్బులు ఏమి పోలేదని అన్నారు. వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు,కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

సారంగాపూర్,ప్రభాతవార్త :

తనకు ఇల్లు లేదని,ఆర్థిక పరిస్థితి బాగా లేదని దోసల్ల రాజం అనే వ్యక్తి శనివారం రాత్రి ఉరి వేసుకున్న సంఘటన సారంగాపూర్ మండలంలోని పోతారం గ్రామంలో చోటు చేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం పోతారం గ్రామానికి చెందిన దొసల్ల రాజంకు ఇల్లు లేదని బాధపడుతూ ఉండేవాడని,ఆర్థిక పరిస్థితి బాగా లేదని,అనారోగ్యంతో ఉండేవాడని,దానితో మనస్థాపం చెంది అతని భార్య,పిల్లలు కూలి పనికి వెళ్లగా చూసి శనివారం రాత్రి తన గుడిసెలో దూలానికి ఉరి వేసుకోవడంతో కుటుంబ సభ్యులు జగిత్యాల ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు.భార్య వెంకటి ఫిర్యాదు మేరకు నమోదు చేసుకొని ధర్యాపు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

## వ్యభిచారం నిర్వహిస్తున్న ముగ్గురు నిర్వాహకులపై కేసు నమోదు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణం బైపాస్ రోడ్డులోని ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్న గృహంపై జగిత్యాల టౌన్ పోలీస్‌లు దాడి చేసి పట్టుకొని ముగ్గురు నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## నేడు జిల్లాలోని మద్యం దుకాణాలకు డ్రా

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 32 మద్యం దుకాణాలకు గానూ జరిగిన టెండర్లకు సోమవారం డ్రా తీయడం జరుగుతుందని జిల్లా ఎక్సైజ్ అధికారి, డిప్యూటీ కమీషనర్ నరసింహారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# మంత్రి అల్లోల ఇంటి ముట్టడికి ప్రయత్నించిన బీజేపీ నాయకులు

- పోలీసులు, బీజేపీ నాయకుల మధ్య తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు
- బీజేపీ నాయకులపై పోలీసుల లాఠీచార్జి
- ఆమరణ దీక్షతో క్షీణిస్తున్న మహేశ్వర్‌రెడ్డి ఆరోగ్యం
- ఆగ్రహంతో ఉన్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :





మాస్టర్‌ప్లాన్ రద్దు చేయాలని కోరుతూ గత వారం రోజులుగా ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారడం, మరో పక్క మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దీనిపై స్పందించకపోవడంతో ఆదివారం రోజు బీజేపీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆగ్రహావేశాలకు లోనై మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఇంటి ముట్టడికి ప్రయత్నం చేశారు. నిర్మల్ నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మహేశ్వర్‌రెడ్డి ఇంటికి చేరుకున్నారు. అక్కడి నుంచి వారు ర్యాలీగా బయలుదేరి మంత్రి ఇంటి ముట్టడికి ప్రయత్నం చేయగా ఈ విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని బీజేపీ నాయకులు, కార్యకర్తలపై లాఠీచార్జీ చేశారు. దీంతో బీజేపీ నాయకులు, పోలీసుల మధ్య తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. బీజేపీ మహిళా నాయకు రాల్లను కూడా పోలీసు లు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

### తారాస్థాయికి చేరుకున్న మాస్టర్‌ప్లాన్ మంటలు...

మహేశ్వర్‌రెడ్డి గత ఐదు రోజుల నుంచి ఆమరణ నిరాహారదీక్ష చేస్తుండడంతో ఆయన ఆరోగ్య పరిస్థితి రోజు రోజుకు విషమించడంతో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మహేశ్వర్‌రెడ్డిని పరా మర్శించడానికి బీజేపీ రాష్ట్ర నాయకులు నిర్మల్ చేరుకుం టున్నారు. అందులో భాగంగానే మొదటి రోజు ఈటెల రాజేందర్, రెండవ రోజు రఘునందన్‌రావులు ఏలేటిని పరామర్శించారు. ఆదివారం రోజు జాతీయ నాయకురాలు, మాజీ మంత్రి డికె అరుణ ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని పరామర్శించడానికి వస్తున్న విషయాన్ని తెలుసుకున్న పోలీసులు దారిలోనే అడ్డుకోవడంతో జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు మంత్రి ఇంటిని ముట్టడించేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన పోలీసులు బీజేపీ ప్రయత్నాన్ని విఫలం చేశారు. మాస్టర్‌ప్లాన్ మంటలు తారాస్థాయికి చేరుకున్నాయి.

### ఉద్రిక్త వాతావరణంగా మారిన నిర్మల్..

మాస్టర్‌ప్లాన్ మంటలు తారాస్థాయికి చేరుకోవడంతో నిర్మల్ పట్టణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆదివారం మంత్రి ఇంటి ముట్టడికి ప్రయత్నం చేయగా కొందరిని పోలీసులు అడ్డుకుని వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇందులో బీజేపీ మహిళ నాయకులు కూడా ఉన్నారు.

### డికె అరుణ అరెస్ట్...

మహేశ్వర్‌రెడ్డి చేస్తున్న ఆమరణ నిరాహారదీక్షకు సంఘీభావం తెలపడానికి వస్తున్న తరుణంలో ఆమెను పోలీసులు మార్గమధ్యలోనే అడ్డుకున్నారు. దీంతో వారిరువురు మధ్య వాగ్వివాదం జరిగింది. అలాగే అటుగా వస్తున్న నిజామాబాద్ ఎంపీ అరవింద్‌ను కూడా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆయన పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డికె అరుణను సోన్ సమీపంలోనే అరెస్ట్‌చేశారు. అక్కడి నుంచి నిజామాబాద్ జిల్లా మోర్తాడ్‌కు తరలించి అటునుంచి హైదరాబాద్‌కు తిప్పి పంపించారు.

# పద్మశాలి మండల అధ్యక్షుడిగా సంజీవ్

కుభీర్, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన కుభీర్‌లోని పద్మశాలి సంఘంలో ఆదివారం పద్మశాలీలంతా సమావేశమై కుభీర్ మండలం పద్మశాలి సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల సంఘం అధ్యక్షుడిగా గద్దం సంజీవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా నాగభూషణ్, గంగా భూషణ్, ప్రధాన కార్యదర్శిగా వాసుదేవ్, రమేష్, కోశాధికారిగా సంతోష్, గౌరవ అధ్యక్షులుగా లింబాద్రిలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల కార్యవర్గాన్ని కుభీర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పద్మశాలిల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని మండల సంఘం అధ్యక్షులు సంజీవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుక గజేందర్, శాప పండరి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నల్ల పోచమ్మ ఆలయ వార్షికోత్సవం

ఖానాపూర్, ప్రభాతవార్త :



పట్టణంలోని గాంధీనగర్ శివారులో గల శ్రీ నల్లపోచమ్మ ఆలయ రెండవ వార్షికోత్సవం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు బిక్కునూరి ఈశ్వరచారి ఆధ్వర్యంలో భక్తులచే నవగ్రహ పూజ, గణపతి పూజ, లక్ష్మీగణపతి, రుద్రహోమం, పూర్ణాహుతి చేయించారు. అనంతరం పూజల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో గాంధీనగర్, శాంతినగర్, తిమ్మాపూర్ పలు కాలనీలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో బీసీ రాజన్న, సిరిపురం నాగరాజు, అశోక్‌రావు, ఇస్తారు రాములు, బక్కశెట్టి లక్ష్మన్, కడుకుంట్ల నర్సింలు, కోమటి భీమన్న, బాపన్న, నర్సయ్య, రాజేశ్వర్, గంగాధర్, మేసు రాజేశ్వర్, త్రివేణి శివ, నాగరాజు, రవీందర్, పలు కాలనీల పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

కడెం, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కడెం మండలంలోని హరిత రిసార్ట్‌లో బీజేపీ నాయకుల నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మహారాష్ట్ర ముకేడు ఎమ్మెల్యే ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జి తుషార్ రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గంలో బీజేపీ పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నాయకులు రాష్ట్రంలో, నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. కార్యకర్తల్లో వర్గాలకు తావులేకుండా అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి రాథోడ్ రమేష్, పెంబి జడ్పీటిసి భుక్యా జానుబాయి, బీజేపీ సీనియర్ నాయకులు హరినాయక్, బీజేపీ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ కోర్ కమిటీ సభ్యుడిగా భాస్కర్ల రాజేశం ఎన్నిక

నస్పూర్, ప్రభాతవార్త

అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ కోర్ కమిటీ సభ్యుడిగా మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణానికి చెందిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధికార ప్రతినిధి భాస్కర్ల రాజేశంను ఎంపిక చేసినట్లు జాతీయ అధ్యక్షుడు అయ్యప్ప దాసు ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర ఏబీపీపీ అధ్యక్షుడు బేతి తిరుమల్ రావు, ప్రధాన కార్యదర్శి పుల్లం రాజులు భాస్కర్ల రాజేశంకు లేఖ అందించారు.

# శివక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

## - డిపో మేనేజర్ ప్రతిమరెడ్డి

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ప్రముఖ శివక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ప్రతిమరెడ్డి తెలిపారు. ప్రతీ శని, సోమవారాలు దిలావర్‌పూర్ మండలంలో గల ప్రముఖ శివక్షేత్రం కదిలి పాప హరేశ్వరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ పేర్కొన్నారు. నిర్మల్ నుంచి కదిలికి చార్జి రూ.30 లు ఉందగా, అలాగే ఏదైనా శివ క్షేత్రానికి బస్సు కావాలనుకునే వారు 30 మంది భక్తులు ఉంటే బస్సు తప్పకుండా ఇవ్వబడుతుందని ఆమె తెలిపారు. మరింత సమాచారం కొరకు నిర్మల్ బస్‌స్టేషన్ ఫోన్ నంబర్ 7382842265కు ఫోన్ చేయాలని ఆమె అన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# మంత్రి తలసాని యాదవ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నేడు కుభీర్ మండల బంద్‌కు పిలుపు

కుభీర్, ప్రభాతవార్త :



భైంసా మార్కెట్ కమిటి చైర్మెన్ రాజేష్ బాబుపై చేయి చేసుకున్న మంత్రి తలసాని యాదవ్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం కుభీర్ మండల బంద్‌కు గిరిజన నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం గిరిజన నాయకులు మీడియా సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ముధోల్ తాలూకాలో కీలకపాత్ర పోషించిన గిరిజన నాయకుడు ప్రస్తుత భైంసా మార్కెట్ కమిటి చైర్మెన్ రాజేష్ బాబును మంత్రి తలసాని యాదవ్ చెంపదెబ్బ వేయడంపై గిరిజన నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నారు. మంత్రి తలసాని యాదవ్‌ను మంత్రి పదవి నుంచి తొలగించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుభీర్ మండల బంద్ ప్రతీ ఒక్కరూ సహకరించాలని డిమాండ్ చేశారు. గులాబ్‌నాయక్ రాథోడ్ శంకర్, వసంత నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కడెం ప్రాజెక్టు వద్ద పర్యాటకుల సందడి

కడెం, ప్రభాతవార్త :



కడెం ప్రాజెక్టు వద్ద ఆదివారం రోజున పర్యాటకుల సందడి నెలకొంది. ఆదివారం సెలవురోజు కావడంతో జిల్లాలోని వివిధ పట్టణాల నుంచి పర్యాటకులు తరలివచ్చి కడెం అందాలను తిలకించారు. ప్రాజెక్టు వద్ద గోడలకు నూతన రంగులు వేయడంతో వచ్చివెళ్లిన వారు ఎంతో చూడముచ్చటగా ఉందన్నారు. తమ కుటుంబ సభ్యులతో కలిసి ఫోటోలు దిగారు. పర్యాటకుల కోసం పక్కనే ఏర్పాటుచేసిన హరిత రిసార్ట్‌లో పర్యాటకులు సేద తీరారు.

# బోధకాల నివారణ మాత్రలు పంపిణీ

ముధోల్, ప్రభాతవార్త :

ముధోల్ మండల కేంద్రంలో ఆదివారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బోధకాల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ బోధకాల నివారణ మాత్రలు వేశారు. ప్రతీ ఒక్కరూ బోధకాల నివారణ మాత్రలు వేసుకోవాలని సూచించారు. మాత్రలు వేసిన ఇంటి సభ్యుల వివరాలు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముద్దు రామకృష్ణయ్య విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే హామీ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ ముద్దుబిడ్డ గత 60 సంవత్సరాలు క్రితం జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్ (గత మల్టీపర్పస్ హైస్కూల్) ప్రధానాచార్యులు, గొప్ప మేధావి,శాస్త్ర సాంకేతిక రంగ సొకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్న ఆ రోజుల్లోనే తన అసమాన ప్రతిభతో విద్యార్థుల సౌకర్యాల కోసం ఎన్నో మౌళిక నూతన విద్యా సదుపాయాలు కల్పించి,పాఠశాలల్లో విద్యాబోధన ఇలాగే ఉండాలని నిరూపించిన మహానుభావులు, విద్యార్థులు ప్రపంచ ప్రఖ్యాతి పొందుటకు కృషి చేసిన స్వర్గీయ ముద్దు రామకృష్ణయ్య చిరస్మరణీయులు.స్థానిక ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ముద్దు రామకృష్ణయ్య మెమోరియల్ సేవా సదన్ (ట్రస్టు) ప్రధాన కార్యదర్శి శివ్‌శంకర్ ఆధ్వర్యంలో సభ్యులంతా కలిసి ఓల్డ్ హైస్కూల్‌లో ముద్దు రామకృష్ణయ్య విగ్రహం ఏర్పాటు చేయవలసిందిగా కోరగా,వారు సత్వరమే స్పందించి రూ.1 లక్ష రూపాయలతో విగ్రహం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ ముద్దు రామకృష్ణయ్య మా తండ్రి గారికి విద్య నేర్పించిన గురువు కావడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని,అంతే కాకుండా చాలా అదృష్టంగా భావిస్తున్నానని,అంతే కాకుండా మా ప్రభుత్వం వీరి జీవిత చరిత్రను 8వ తరగతి తెలుగు వాచకంలో పాఠ్యాంశంగా చేర్చడం జరిగిందని అన్నారు.గత 2009 సంవత్సరాల్లో ఓల్డ్ హైస్కూల్ (గత మల్టీపర్పస్ హైస్కూల్)లో ముద్దు రామకృష్ణయ్య గారి విగ్రహం ఏర్పాటు చేయగా కొన్ని మాసాల క్రితం ధ్వంసం చేయబడినది.ఈ కార్యక్రమంలో ఎర్ర తిరుపతయ్య,గైని లచ్చన్న,కాలగిరి బాపురెడ్డి, ఎలిమిల్ల సత్తయ్య,పూటూరి గౌరిశంకర్, లక్ష్మి కాంతారావు,దేవరశెట్టి జనార్ధన్,కప్పల చంద్ర మౌళి,రాధాకిషన్,దువ్వాసి శ్రీహరి, ఈశ్వరయ్య, ఆవారి కైలాసం, హనుమండ్లు, ప్రభాకర్,మిసాక్ అహ్మద్,ఎనుగుర్తి ప్రసాద్,సూరజ్ శివశంకర్, ప్రధాన కార్యదర్శి పితాజీ ముద్దు రామకృష్ణయ్య మెమోరియల్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని,ఈటెల రాజేందర్‌ను కలిసిన బిజెపి నాయకులు రవీంధర్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి,ఎలక్షన్ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బిజెపి సీనియర్ నాయకులు.రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం బిజెపి జగిత్యాల నియోజకవర్గ ఇంఛార్జీ ముదిగంటి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు,కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని, ఎలక్షన్ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ మర్యాద పూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించిన బిజెపి సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు-లక్ష్మి. రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి జగిత్యాల నియోజక వర్గంలో జరుగుతున్న పార్టీ సమస్యలపై వారితో చర్చించారు.అనంతరం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల గడ్డతో నాకు ఎనలేని అనుబంధం అని గుర్తు చేశారు.నా శిష్యులు ముదిగంటి జితేందర్‌రెడ్డి ఎసిఎస్ రాజు కానీ నమిక్షీన సిద్ధాంతం కోసం 1980 నుంచి పనిచేస్తున్నాం అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ కౌన్సిల్ ఎసిఎస్ రాజు,నారేంధుల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి,వేముల పోచమల్లు, సీనియర్ నాయకులు సిపెల్లి రవీందర్,లింగంపేట శ్రీనివాస్,చిటి శేఖర్‌రావు,ఆముధ రాజు, బదే శంకర్,మాడిశెట్టి మల్లేశం,విద్య తకుర్,గట్టిపెల్లి జ్ఞానేశ్వర్,నారాయణరెడ్డి,రాధ కిషన్,బిట్టు, సంతోష్,రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే వికాసం సమగ్ర అభివృద్ధి సాధ్యం

## మహేంద్ర ప్రతిభా పురస్కారాలలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా మహేంద్ర (మేదర) సంఘం ప్రతిభ పురస్కారాలు 2022-23 పట్టణంలోని ఎస్‌వివిఎల్‌ఆర్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించు కోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి సభాధ్యా క్షులుగా పట్టణ మేర సంఘం అధ్యక్షులు చింత గంగారాం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్య ద్వారానే వికాసం సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. స్వరాష్ట్రంలో ప్రభుత్వం నాణ్యమైన విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని,బడుగు బలహీన, మైనార్టీ వర్గాల పిల్లల్లో దాగున్న శక్తి సామర్థ్యాలు బయటికి రావడానికి ఇవి ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని అన్నారు.జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ వ్యవసాయ చేతివృత్తులు కనుమరుగవుతున్న తరుణంలో వ్యవసాయం కూడా యాంత్రికమై పోయిందని వ్యవసాయ అనుసంధానమైన వృత్తి వెదురు వృత్తి అని గుర్తు చేశారు.వివిధ పథకాలతో సబ్బండ వర్గాల అభ్యున్నతికి కెసిఆర్ కృషి చేస్తున్నారని అన్నారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ హరితహారంలో ప్రభుత్వం అనవసరమైన మొక్కలు నాటేకన్నా వెదురు మొక్కలను పెంచడం ద్వారా పర్యావరణం పరిరక్షించేందుకు దోహదం చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెడు తున్నామని చెప్పుకుంటూ పోతుందే తప్పా చేసిందేమి లేదన్నారు.మేదరులకు చేసిందేమీ లేదని వెదురు వృత్తిదారుల సమస్యలను కాంగ్రెస్ మేనిఫేస్టోలో చేర్చుతామని హామీ ఇచ్చారు.జిల్లా అదనపు జాయింట్ కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ విద్య వల్లనే సర్వం సాధ్యమని అన్నారు.పిల్లలు వల్లనే సర్వం సాధ్యమని అన్నారు.పిల్లలు విద్యపై దృష్టి కేంద్రీకరించి చదువుకోవడం వల్ల ఉన్నత స్థానాలు అధిరోహిం చవచ్చని,తల్లిదండ్రులు కూడా పిల్లల విద్యని




తరచుగా పరీక్షిస్తుండాలని బాగా చదవాలి.బాగా ఎదగాలి.మన చుట్టూ సమాజం ఎదగడానికి మనం ఉపయోగపడాలని పిలుపునిచ్చారు. గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ బిసి కులాల్లో విద్యపై చైతన్యం రావాలని మారుమూల గ్రామాల్లో సైతం చిన్న చిన్న కులాల్లో పిల్లల్ని బాగా చదివించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సభా ధ్యాక్షులు చింత గంగారాం,డాక్టర్ చింత రమేష్,చింతల గంగాధర్,చింత రమేష్,వేముల శ్రావణ్,బొమ్మిడి నరేష్,గైని లచ్చన్న, భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గంగపుత్ర సంఘానికి నిధులకై ఎమ్మెల్యేకు వినతి



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన గంగపుత్ర సంఘ సభ్యులు గంగపుత్ర సంఘం అదనపు పనుల నిమిత్తం నిధులు మంజూరు చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే 2 లక్షల నిధుల మంజూరుకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎఫ్‌సిఎస్ చైర్మన్ గుమ్ముల అంజయ్య,నాయకులు సంఘం అధ్యక్షులు భీమయ్య,ఉప అధ్యక్షులు రవి,కార్యదర్శి గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

## రెండవ టెట్ నమూనా పరీక్షకు విశేష స్పందన

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :

ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కోనేరుచారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహిం చిన రెండవ టెట్ నమూనా పరీక్షకు విశేష స్పందన లభించినట్లు ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెట్ నమూనా పరీక్షలను అభ్యర్థులు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని అన్నారు.

# జగిత్యాల వార్త



## శ్రీసీతారామాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం ఆదివారం స్తంభ శిఖర స్థాపన ,విగ్రహ ప్రతిష్ఠ,శ్రీ సీతారామ శాంతి కళ్యాణం చొప్పకట్ల శ్రీకాంత్ శర్మ పురోహితుల ఆధ్వర్యంలో జరిగిన ప్రతిష్ఠాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.భక్తులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.తదనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి,ఎంపిటిసి మల్లారెడ్డి,శ్రీరామ సేవా సమితి కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక ఎమ్మెల్సీకి ఘన స్వాగతం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఎమ్మెల్యే ప్రవాస యోజన కార్యక్రమంలో భాగంగా జగిత్యాల నియోజకవర్గంలో 8 రోజుల పర్యటన నిమిత్తం జగిత్యాలకు విచ్చేసిన కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్సీ బిజి పాటిల్‌కు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి ప్రవీణ్,జగిత్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మదన్మోహన్‌లు శాలువాతో సంతరించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి,సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్‌కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దెల గంగరాజు,జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి అనిల్,బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో నివసిస్తున్న ధర్మపురి నియోజకవర్గం యువతతో మంత్రి ఆత్మీయ సమ్మేళనం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గానికి చెందిన గొల్లపల్లి, ధర్మపురి,వెల్గటూర్,ఎండపల్లి,పెగడపల్లి,బుగ్గారం,మండలాలకు చెందిన హైదరాబాద్‌లో నివసిస్తున్న చదువుతున్న విద్యార్థులు, ఉద్యోగులు, యువతియువకులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్.ఈ సమావేశంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు,విద్యావిధానం,నియోజకవర్గ స్థితిగతులపై సుదీర్ఘంగా చర్చించారు.

# అంతా హడావుడే తప్ప.. అభివృద్ధి లేదు..

### బిఎస్పి పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి ఉష

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కునారం వెన్నంపల్లి గ్రామాలలో ఆదివారం మన ఊరు - మన ఉష 26వ రోజు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్ దాసర ఉష హాజరై విలేరులతో మాట్లాడుతూ 9 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి ఎందలేదని, వందల కోట్లు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ప్రారభిస్తున్నామని హడావిడి చేస్తున్నారే తప్ప ప్రజలకు పనులు చేయాలని చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ బంధుల పేరుతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని,ఇంకా ప్రజలు ఈ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎట్టి పరిస్థితిలో నమ్మే ప్రసక్తిలో లేరని అన్నారు. రానున్న అసెంబ్లి ఎన్నికల్లో బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజల ఆశీర్వాదాలతో ఎమ్మెల్యే నామినేషన్ వేయ నున్నట్లు,ఏనుగు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గొట్టే రాజు,జిల్లా మహిళా కన్వీనర్ పూరేళ్ల స్వప్నగౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు కంపల్లి బాబు,పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షుడు బొంకురి దుర్గయ్య,ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ యాదవ్,ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్, కాల్వశ్రీరాంపూర్ మండల అధ్యక్షులు కుమ్మరి కుంట రవికుమార్,కాల్వశ్రీరాంపూర్ గ్రామ మహిళా కన్వీనర్ కుమ్మరికుంట శారధ, కాల్వశ్రీరాంపూర్ మండల కోశాధికారి కోర్రే కిరణ్,సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు బోయిని రంజిత్,సుల్తానాబాద్ కోశాధికారి అల్లెపు చంద్రశేఖర్,బివిఫ్ జిల్లా కన్వీనర్ మచ్చ రాహుల్,స్థానికులు ఏడేల్లి అశోక్,వివిధ మండల కమిటీ సభ్యులు,సీనియర్ నాయకులు మల్లారపు రవిందర్,కార్యకర్తలు,మహిళలు,బివిఫ్ టీం తదితరలు పాల్గొన్నారు.

## ఘనంగా కరీంనగర్ జడ్పి చైర్ పర్సన్ కూతురు వివాహం

**- నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి గంగుల కమలాకర్**

జమ్మికుంట, ప్రభాత వార్త:

కరీంనగర్ జడ్పి చైర్పర్సన్ కనుమల్ల విజయ గణపతి దంపతుల చిన్న కుమార్తె నవ్య శ్రీ శరత్ ల వివాహం పట్టణంలోని ఎంపిఆర్ గార్డెన్ లో అతిరథ మహారథుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఆదివారం జమ్మికుంట పట్టణంలోని ఎంపిఆర్ గార్డెన్ లో కరీంనగర్ జడ్పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ గణపతి దంపతుల కూతురు వివాహ మహోత్సవానికి బిసి సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవి శంకర్ హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. వేలాదిమంది ప్రజలు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదే విధంగా జమ్మికుంట ఎంపిఆర్ గార్డెన్ లో జరిగిన మున్సిపల్ కౌన్సిలర్ పొనగంటి విజయ లక్ష్మి మల్లయ్య దంపతుల కూతురు నిశ్చితార్థం వేడుకలకు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గోపి, నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆర్వి. కర్ణన్, కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీవి రామకృష్ణరావు, కరీంనగర్ జిల్లా కేడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, వీణవంక జడ్పిటిసి మాడ వనమాల సాధవ రెడ్డి, వీణవంక ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, ఇల్లందకుంట ఎంపిపి సరిగొమ్ముల పావణి వెంకటేష్, దొడ్డే మమత ప్రసాద్, హుజురాబాద్ ఎంపిపి రాణి సురేందర్ రెడ్డి, నియోజకవర్గంలోని పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ కార్యక ర్తలు, నాయకులు తది తరులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.



## బీసిలు రాజ్యాధికారాన్ని సాధించుకోవాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



బీసీలందరికి వెంటనే 10 లక్షల బీసి బంధు ప్రకటించాలని బీసి సంక్షేమ సంగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కొండపల్లి గ్రామంలో బీసి సంక్షేమ సంఘం నాయకులతోకలిసి పర్యటించారు. అనం తరం గ్రామస్థులతో నిర్వమిచంఇన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసిలలో చాలా వెనుకబడిన వారు నిరుద్యోగులు ఉన్నారని, వెంటనే వారిని ప్రభుత్వం గుర్తించి 10 లక్షల బీసి బంధు ప్రకటించాలని అన్నారు. బీసిల సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే ఖచ్చితంగా బహుజనులకి రాజ్యాధికారం రావాలని ఆ దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసిలు కలిసి రాజ్యాధికారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేద్కర్ల ఆలోచనా విధానంతో ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నగేష్ ,శంకర్ పటేల్, బీసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్కుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వైరగడే మారుతి, పటేల్, బీసి యువజన సంఘం ఆసిఫాబాద్ డివిజనన అధ్యక్షుడు ప్రశాంత్, బీసం సంక్షేమం మండల అధ్యక్షుడు సాయికృష్ణ, ఎంపిటిసి రఘుపతి, సర్పంచ్ పోచయ్య, వార్డు మెంబర్ సత్తయ్య నాయకులు తిరుపతి, శ్రీకాంత్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## అన్నబాహు సాటే చేసిన సేవలు ఆదర్శనీయం

జైనూర్,ప్రభాతవార్త :

లోక్ సాహిరి సాహిత్య సామ్రాటన అన్నాబాహుసాటే చేసిన సేవలు ఆదర్శనీయమని లక్ష్మణ్యాదవన; జంగాం సర్పంచ్ శ్యామ్రావు అన్నారు. మండలంలోని జంగాం పంచాయతీలో ఆదివారం అన్నాబాహుసాటే 103వ జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం జంగాంలో అన్నబాహుసాటే విగ్రహ ప్రతిష్టాపనకు వారు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆనాటి కాలంలో అన్న బాహుసాటే చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజల ముందుకు వెళ్లాలని ఆయన ఆశయ సాధన కోసం కృషిచేయాలని అన్నారు. భావితరాల తెలిసే విధంగా ఇలాంటి జయంతి కార్యక్రమాలు నిర్వహించాలని వ ఆరు కోరారు. ఈ కార్యక్రమంలో మాంగ్ సమాజ్ కొమురం భీం జిల్లా అధ్యక్షులు పుల్లూరే విజయ్కుమార్, గౌరవ అధ్యక్షులు మావాలే దత్త, జిల్లా ఉపాధ్యాక్షులు ఘటే రామారావు, మోరే శివాజి, చంద్రకాంత్ సవంతి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

జైనూర్, ప్రభాతవార్త :

గ్రామాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ఎండీఏ పరిశీలకులు లక్ష్మణ్ అన్నారు. ఆయన ఆదివారం మండలంలోని ఉషగా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి గ్రామాల్లో సందర్శించి ప్రభుత్వ పరంగా అందుతున్న వైద్య సేవల గురించి ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన వైద్య ఉద్యోగులతో మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయకూడదని ఎండీఏ కార్యక్రమాలు విస్తృతం చేయాలని అన్నారు. వైద్య ఉద్యోగులు వారి సబ్ సెంటర్ల వారిగా రోజు పర్యవేక్షణ చేస్తూ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా శాఖ సబ్ యూనిట్ అధికారి జాదవ్ గణేష్ హెచ్ఈఓ జాదవ్ రమేష్, సూపర్వైజర్ జంగు, ఏఎన్ఎంలు , ఆశా వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా హన్మంతరెడ్డి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని ఎంపిక చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్గా దమ్మన్నపేట గ్రామానికి చెందిన కొత్తింటి హన్మంతరెడ్డి తో పాటు, 13 మంది డైరెక్టర్లను ప్రతిపాదిస్తూ రాష్ట్ర పురపాలక శాఖ, ఐటి శాఖ మంత్రి మంత్రి కల్వకుంట్ల తారకరామారావు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్రెడ్డికి ఆదివారం ఉత్తర్వులు జారిచేశారు. డైరెక్టర్లుగా గోగు లింగం యాదవ్, మెల్ల నిరంజని, బరిగెల అభిలాష్, న్యాలపల్లి లక్ష్మినారాయణ, బానోతు గోవింద్, పల్లెపు నర్స య్యా, ఎస్కె రహమత్అలీ, గాదం లింగం, రంగు దేవయ్య, వేముల దేవాగౌడ్, గొడుగు దేవయ్య, రేణికింది నాగరాజు, డొంతినేని పాపారావులను మంత్రి కెటిఆర్ ప్రతిపాదిస్తూ వ్యవసాయ శాఖ మంత్రికి ఉత్తర్వులు జారిచేశారు. నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం దాదాపు ఖరారు కావడంతో, నూతన పాలకవర్గం సభ్యులు ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపి పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలి

కాగజ్నగర్, ప్రభాతవార్త :



ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని బీజేపి జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం కాగజ్నగర్ పట్టణంలోని ఎస్ఎస్ కాలనీలో నిర్వహించిన ఎమ్మెల్యే పార్లమెంట్ ప్రవాస్ యోజన అసెంబ్లీ స్థాయి మీటింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీజేపి చిముర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కీర్తి కుమార్ బంగడియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను ప్రతీ గ్రామంలోని గడపడగడపకు చేకురుకేలా కార్యకర్తలు నాయకులు కృషిచేయాలని తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపి పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్వాయి హరీష్బాబు, కొంగ సత్యనారాయణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాళిదాసు ముజెందర్, తాలూకా కన్వీనర్ వీరభద్రచారి, జిల్లా ఉపాధ్యాక్షులు, కార్యదర్శులు, జిల్లా కోశాధికారి, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఓబీసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మోర్చాల అధ్యక్షులు, కార్యదర్శులు, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 22న మార్లవాయిలో జానపద దినోత్సవ సభ

జైనూర్,ప్రభాతవార్త :

మండలంలోని మార్లవాయి గ్రామ పంచాయతీలో ఈనెల 22న జానపద దినోత్స వ సభను నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వర్రావు తెలిపారు. ఈ సభ ఏర్పాట్లపై ఆదివారం గ్రామస్థులతో ప్రత్యేక సమావేశం నిర్వమించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రపంచ జానపద దినత్స వ సభను మనమందరం సంస్కృతి సాంప్రదాయాలతో ఏర్పాటు చేయుటకు సర్వం సిద్ధం కావాలని అన్నారు. సభ ఏర్పాట్లపై చర్చించారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ సావిత్రి ధర్మేందర్, గ్రామ పటేల్ హనుమంతరావు, మాజీ సర్పంచ్ కనకకొద్దు, హైమాండ్స్ యూత్ సభ్యులు సుదర్శన్, అంకుస్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# రసమయి పాలన మాకు వరం..మీ గెలుపే మాలక్ష్యం..

## తొలిపొద్దు పర్యటనలో ఎమ్మెల్యేను ఆశీర్వదించిన ప్రజలు..

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**

మీ పాలన మాకు ఓ వరం లాంటిది బిడ్డా మీ గెలుపే మాలక్ష్యం అన్నా అంటూ ఆదివారం తిమ్మాపూర్ మండలంలో జరిగిన తొలిపొద్దు పర్యటనలో రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్,మానకొండూర్ శాసన సభ్యులు డా.రసమయి బాలకిషన్‌ను ప్రజలు ఆశీర్వాదించారు.తొలిపొద్దు పర్యటనలో భాగంగా ఆదివారం ఉదయం మన్నెంపల్లి,పోలంపల్లి గ్రామాలలో ఆయన సుడిగాలి పర్యటన చేశారు.ఆయా గ్రామాలలోని ప్రధాన వీధుల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సత్వరమే పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించి ఎమ్మెల్యే రసమయి తమ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మేడి అంజయ్య,బొజ్జ తిరుపతి, మన్నెంపల్లి ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్,



బిఆర్ఎస్‌మండలఅధ్యక్షులు రావుల రమేష్, బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,నాయకులు పొరునంది జలపతి,బూడిద వేణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

**పెగడపల్లి - ప్రభాతవార్త :**



మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్ మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలుపుటకు, సాంకేతిక రంగంలో ముందుకు తీసుకుపోవడానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, తడగొండ రాజు, ప్రధాన కార్యదర్శి చాట్ల విజయ భాస్కర్, నాయకులు కదారి తిరుపతి,పూసాల తిరుపతి, చాట్ల ప్రశాంత్, తడగొండ తిరుపతి, మల్యాల ఎల్లయ్య, నేరెళ్ల రాజేశం గౌడ్, శ్రీరాం అంజయ్య, పులి లక్ష్మణ్, కొత్తూరి మధుకర్, కొండ రామగౌడ్, వంశీధర్ రావు, శంకర్ గౌడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి బైఠాయింపు

**ముత్తారం, ప్రభాతవార్త.**



ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు బైఠాయించిన సంఘటన ఇప్పల్లపల్లి (రామక్రిష్టాపూర్) గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన చిప్పకుర్తి రజిత రామక్రిష్టాపూర్ గ్రామానికి చెందిన జనగామ సాగర్ గత రెండేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మోసం చేశాడంటూ ఆదివారం ప్రియుడి ఇంటి ముందు రజిత బైఠాయించి నిరసన తెలిపింది. పెళ్లి చేసుకోవాలంటూ బీష్మించుకు కూర్చుంది. విషయం తెలిసిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రజితతో మాట్లాడారు. జరిగిన సంఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరగా, రజిత ఎట్టకేళకు ప్రియుడు జనగామ సాగర్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

## విగ్రహ ప్రతిష్టాపనను విజయవంతం చేయండి

**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో గల శ్రీ కోదండ రామాలయం ఆవరణలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ అత్తె లలిత చంద్రమౌళి తెలిపారు. విగ్రహ దాత ముత్తారం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ బొజ్జ సురేందర్ సరోజ దంపతులు ఆధ్వర్యంలో జరిగిన ఈ విగ్రహ ప్రతిష్టాపనకు మండలంలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు. ఉదయం 8గంటలకు ఈ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం యాజ్ఞికులు కొండపాక శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## తిమ్మాపూర్ మండల బ్రాస్ బ్యాండ్ యూనియన్ అధ్యక్షులుగా పొన్నం శ్రీనివాస్

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బ్రాస్ బ్యాండ్ యూనియన్ సమావేశం ఆదివారం తిమ్మాపూర్ మండల కేంద్రంలో నిర్వహించారు.ఈ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులు గాకేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,అధ్యక్షులుగా పొన్నం శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగాయండీ చాంద్ పాషా,గౌరక సలహాదారుగా పొరునంది రవి, ఉపాధ్యక్షులుగా యం.డి బషీర్,యండీ.రఫీ,కోశాదికారిగా కిన్నెర సతీష్, యండీ రహీంలను ఎనుకున్నారు.అలాగే కార్యవర్గ సభ్యులుగా దుర్గం అశోక్,కామెర కనకయ్య,కొంరయ్య,రాజ్‌కుమార్, యండీ.ఫక్రుద్దీన్, నర్సయ్య,మునిగంటి ఎల్లయ్య,శ్రీనివాస్,పొన్నం దశరధం,తాళ్ళ కిరణ్, యండి. అశోక్,యండి యూసుఫ్‌లను నియమించారు.అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో ఉన్న కమిటీ పదవి కాలం ముగిసినందున రద్దుపరిచి నూతన కమిటీని ఎన్నుకోడటం జరిగిందన్నారు.అలాగే సంఘం అబివృద్దికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

## వేములవాడ టికెట్టు చెన్నమనేని రమేష్‌బాబుకే కేటాయించాలి

**వేములవాడ, ప్రభాతవార్త.**



వేములవాడ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబుకి కేటాయించాలని వేములవాడ నియోజక వర్గ ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో అభిప్రాయాన్ని తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో నియోజక వర్గంలోని పార్టీ మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎమ్మెల్యేతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడ నియోజక వర్గంలో చెన్నమనేని గెలుపు సునాయాసంగా ఉంటుందని, అందుకే ఆయనకు సీటు కేటాయించాలని కోరారు. అన్ని సర్వేలు ప్రజాభిప్రాయంలో చెన్నమనేని ముందంజలో ఉన్నారని మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సిట్టింగ్‌లకే సీట్లు ఇస్తామని చెప్పి వ్యాఖ్యల ప్రకారమే కేటాయించాలని అన్నారు. నీతి నిజాయితీకి మారుపేరైన రమేష్‌బాబుకు అన్యాయం జరగకుండా చూసే బాధ్యత పార్టీదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలోని అన్ని మండలాల పార్టీల అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.




## చందుర్తిలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**చందుర్తి, ప్రభాతవార్త.**



భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, బస్టాండ్ కూడలిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి మాట్లాడుతూ ఐటి రంగాన్ని అట్టడుగుల ఉన్నటువంటి పేదలను ముందుకు తీసుకు వెళ్లడానికి రాజీవ్ గాంధీ ఎంతగానో కృషి చేశారని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ముందుకు కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ నియోజక వర్గ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, ఎంపిటిసిలు పులి రేణుక సత్యం, మ్యాకల గణేష్, నాయకులు బొజ్జ మల్లేశం, గొట్టే ప్రభాకర్, శ్రీనివాస్, దారం చంద్రం, సంతపూరి బాలు, మధు తదితరులున్నారు.

## మల్యాలలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతోత్సవం

**మల్యాల, ప్రభాత వార్త:**



స్వర్గీయ రాజీవ్ గాంధీ 79వ జయంతి వేడుకలను ఆదివారం మల్యాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బ్లాక్ చౌరస్తాలో గల సోనియా గాంధీ గుడి వద్ద రాజీవ్ గాంధీకి ఘనంగా నివాళులు అర్పించి కేక్‌ను కత్తిరించి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు రాజీవ్ గాంధీ దేశ యువతకు దేశ ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ళ సతీష్ రెడ్డి, మాజీ జడ్పిటిసి శోభారాణి, దారం ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఎడపల్లి రాజిరెడ్డి, గంగాధర్, లక్ష్మణ చారి, ఇమామ్, శనిగరపు తిరుపతి, అంజి, సూర సాయి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన కందుకూరు సౌందర్య అనారోగ్యంతో మృతి చెందగా గ్రామస్తుల ద్వారా సమాచారం అందుకున్న యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి తమ ప్రతినిధుల ద్వారా ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం పంపించగా ఆదివారం తమ అనుచరులు మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ హామీద్, మాజీ సర్పంచ్ ఐలయ్య, అప్పని కొమురయ్య, యారా కొమురయ్య, అమృత ప్రభాకర్, సమిండ్ల చిట్టి, లోకేష్ తోపాటు తదితరులు ఉన్నారు. ఇదిలా ఉండగా లస్మక్కపల్లిలో సైతం ఉడుత కొమురమ్మ ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబానికి ఐదువేల ఆర్థిక సహాయం అందించారు.

# నవ భారత నిర్మాత రాజీవ్ గాంధీ ఆశయాలు కొనసాగించాలి





**సాంకేతిక విజ్ఞానానికి బాటలు వేసింది రాజీవ్ గాంధీ**
**ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు**
**బట్టివాడలో కేక్‌కట్ చేసి,జయంతి వేడుకలు**
**రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు**
**కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని బట్టివాడలో రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి,నివాళులర్పించారు.రాజీవ్‌గాంధీ అమర్ హై,జబ్ తక్ చాంద్ సూరజ్ రహెగా,తబ్ తక్ రాజీవ్ గాంధీ నాం రహేగా...రాజీవ్ గాంధీకా బలిదాన్..యాద్ రఖేగా హిందూస్థాన్ ...అంటూ నినాదాలు చేశారు.రాహుల్‌గాంధీ నాయకత్వం... సోనియా గాంధీ నాయకత్వం... మల్లికార్జున ఖర్గే నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.అనంతరం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేశారు.దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన త్యాగాల కుటుంబం రాజీవ్‌గాంధీ కుటుంబమని,ఆయన ఆశయ సాధనాలకు అనుగుణంగా కృషి చేయాలని అన్నారు.సాంకేతిక విజ్ఞానం కోసం బాటలు వేశారు.అప్పుల రాష్ట్రంగా మార్చిన కెసిఆర్‌కు గుణపాఠం చెప్పాలి.బిఆర్ఎస్ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి.దేశ సమగ్రత కోసం ఇందిరాగాంధీ ప్రాణాలు త్యాగం చేశారు.కులాలు,మతాల పేరిట విచ్ఛినం చేసే కుట్రను భగ్నం చేసేందుకు రాజీవ్‌గాందీ శాంతియాత్ర చేపట్టారు.సాంకేతిక విజ్ఞానానికి బాటలు వేసింది రాజీవ్‌గాంధీ అని,దేశ నిర్మాణంలో యువకుల భాగస్వామ్యం కోసం ఓటు హక్కును 21 నుండి 18కి తగ్గించారని అన్నారు.పంచాయతీలకు కేంద్రం నిధులు మంజూరు చేసేలా చట్టం రూపొందించి,పంచాయతీలను పటిష్టం చేశారు.నేడు పార్టీలు అధికారమే లక్ష్యంగా మాత్రమే పని చేస్తున్నారు.కార్యక్రమంలో పిసిసి ప్రచార కార్యవర్గ సభ్యులు గిరినాగభూషణం,బండ శంకర్,కమల్,పటట్ణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మెహన్,గాజుల రాజేంధర్,మోయిజోద్దిన్,మున్న,నేహాల్,దయాల శంకర్,జిల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి,నక్క జీవన్, పుప్పాల అశోక్,చిట్ల లత అంజన్న,అల్లాల సరిత,అనిత,విజయ గౌతంరెడ్డి, రజిత, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా మధు,నాగేంధ్ర, మామిడిపెల్లి మహిపాల్,లైసెట్టి విజయ్, రియాజ్, మధు, కిషోర్, ఇర్ఫాన్, సావన్, కరీం, అహ్మద్, అనిల్, శివకృష్ణ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ తెరపైకి కౌశిక హరి ?

**- రామగుండంలో మారుతున్న సమీకరణాలు - రాజకీయ వర్గాలలో ఆసక్తికరమైన చర్చ**

**గోదావరిఖని, ప్రభాతవార్త :** రామగుండం టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీలో అనూహ్యమైన రాజకీయ పరిణామాలు మారుతున్నాయి. రెండు, మూడు రోజుల క్రితం భాజాపా నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరడానికి అగ్ర నాయకత్వంలో సంప్రదింపులు జరిపి పార్టీ కండువా కప్పుకోవడానికి ముహూర్తం ఖరారు చేసుకున్న కౌశిక హరి పేరు తెరపైకి రావడం తీవ్ర సంచలనం కలిగిస్తుంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించక మూడు నెలల ముందుగానే చారిత్రాత్మకంగా బిఆర్ఎస్ పార్టీ దాదాపు వంద మందికి పైగా అభ్యర్థుల జాబితా విడుదల చేయడానికి పార్టీ అధినేత సంసిద్ధంగా ఉన్నట్లు మీడియా సంస్థలు ప్రచారం చేయడం వల్ల బిఆర్ఎస్ పార్టీ ఎంత ధైర్యంగా ఉందో రాజకీయ నాయకులు, పరిశీలకులు అంఛనా చేయలేకపోయారు. రామగుండంలో సిట్టింగ్ ఎమ్మెల్యేపై అయిదుగురు, ఆరుగురు నాయకులు తిరుగుబాటు చేయడం లాంటి పరిణామాలు ఆయనకు విపత్కర పరిస్థితులు ఏర్పడ్డాయని భావిస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా గళమెత్తిన నాయకుల తీరుపై పార్టీ అధిష్టానం కూడా స్పందించడం ఇక్కడ పెద్ద ఎత్తున చర్చ జరిగింది. పార్టీ టికెట్ కేటాయింపులు కేవలం సర్వేల ఆధారంగానే పార్టీ అధినేత కీలకమైన నిర్ణయం తీసుకుంటారని, ఇందులో మీకు కూడా అవకాశం లభించే ఛాన్స్ ఉంటుందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర మంత్రి కెటిఆర్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో వ్యాఖ్యానించడంతోపాటు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా ఉన్న రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ స్థానంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ రామగుండం నియోజక వర్గం ఇన్‌ఛార్జిగా బాధ్యతలు వ్యవహరిస్తారని కేటిఆర్ నిర్ణయం తీసుకోవడం కూడా పెద్ద పరిణామంగా చెప్పవచ్చు. దీంతోపాటు గడిచిన పక్షం రోజులుగా అనేక మీడియాలలో రామగుండం ఎమ్మెల్యే చందర్ టికెట్ పెండింగ్‌లో పెడతారని, ఆయనపై అగ్రనేత ఆగ్రహంతో ఉన్నారని, ఆయనకు సిట్టింగ్‌లకు ఇచ్చే జాబితాలో ఆయన పేరు లేదని, రకరకాలుగా ప్రచారం జరుగుతుంది. అంతేగాకుండా ప్రముఖ మీడియాలలో కూడా రామగుండం సిట్టింగ్ ఎమ్మెల్యే మారుస్తారని వార్తలు రావడం ఈ క్రమంలో ఇక్కడ 2009లో కేవలం 1200 తేడాలతో ఓడిపోవడం, ఆ తరువాత 2014లో జరిగిన ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి మూడవ స్థానంలో ఓట్లు పొందిన కౌశిక హరి పార్టీలో చేరడం లాంటి పరిణామాలు ఇక్కడి రాజకీయ విశ్లేషకులను ఆలోచింపజేస్తున్నాయి. వీటికి తోడు తాజాగా రెండు రోజుల క్రితం ఒక ప్రముఖ మీడియా సంస్థ కూడా రామగుండంలో మరికొన్ని నియోజక వర్గాలతోపాటు సిట్టింగ్ ఎమ్మెల్యేతోపాటు కౌశిక హరిని కూడా సర్వేలో ఫైనల్‌గా పార్టీ నిర్వహిస్తున్న వార్తలు కూడా రామగుండం సిట్టింగ్ మారుస్తుందని లేదా పెండింగ్‌లో పెడుతారన్న ప్రచారం జోరుగా సాగుతుంది. ఈ రోజు ఉదయం 11గంటలకే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రకటన చేస్తుందన్న ప్రచారం కూడా ఇక్కడ రాజకీయ వర్గాలలో అత్యంత ఆసక్తికరంగా ఉంది.



# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**- నాణ్యత ప్రమాణాలు పాటించాలి - అధికారులు ప్రతిరోజు పనులు పరిశీలించాలి**
**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆదేశించారు.జగిత్యాల పట్టణ 10వ వార్డు లింగంపేటలో సౌడలమ్మ ఆలయ ప్రహారీ గోడ,సిసి రోడ్డుకు రూ.10 లక్షలు నిదులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.అంతకుముందు సౌడలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ 10వ వార్డులో 1 కోటి 50 లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు.వ్యవసాయ ఆధారిత ప్రాంతం లింగంపేట్,24 గంటల కరెంటుతో రైతు జీవనవిధానంలో మార్పు,కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు కోతలు అని పేపర్‌లో వచ్చింది.అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని,బిజెపి ,కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్న చోట 2 వేల పెన్షన్ లేదని అన్నారు.కళ్యాణలక్ష్మి,రైతుబంధు,భీమా లాంటి పథకాలు దేశంలో ఎక్కడా అమలు కావడం లేదని అన్నారు.అతి తక్కువ కాలంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది అని అన్నారు.కుల వృత్తులు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ,ధర్మ రక్షణ కోసం కృషి చేస్తుందని



అన్నారు.నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి కోట్లలో నిదులు కేటాయించి,అన్ని మతాల వారికిసైతం నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కమిషనర్ అనిల్,డిఈ రాజేశ్వర్,కౌన్సిలర్ భారతి రాజయ్య,ఎఫ్‌సిఎస్ చైర్మన్ అంజయ్య,డైరెక్టర్ ఆరుముళ్ల పవన్,మాజీ ఎఎంసి చైర్మన్ దామోదర్‌రావు,రైతుబంధు సమితి కన్వీనర్ రవీంధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చిరంజీవి, శ్రీనివాస్, మహేష్, ధర్మయ్య, నర్సయ్య, లక్ష్మణ్, కౌన్సిలర్‌లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

**- బిజెపి, బిఆర్ఎస్ రెండు తోడు దొంగ పార్టీలే**





**వేములవాడ, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఎఐసిసి సెక్రటరీ క్రిస్టఫర్ తిలక్ అన్నారు. వేములవాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఐసిసి సెక్రటరీ క్రిస్టఫర్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, పార్టీ జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ తెచ్చింది.. ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని అన్నారు. తోడు దొంగలుగా కేంద్రంలో భాపాజా, రాష్ట్రంలో భారాసా పార్టీలు ప్రజల సొమ్మును దారాదత్తం చేస్తున్నాయని మండిపడ్డారు. మాజీ పార్లమెంట్ సభ్యులు, పిసిసి ఉపాధ్యక్షులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. సామాజిక తెలంగాణ, పేద ప్రజలకు ఉపయోగపడే ప్రత్యేక రాష్ట్రంగా రూపొందాలని కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర మిచ్చిందని, కానీ ఇప్పుడు నియంతృత్వ పాలనతో రాష్ట్రం అప్పుల పాలైందని అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పడానికి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని కోరారు. 10 సంవత్సరాల ఈ ప్రభుత్వం చేసిన అవినీతి పనులను ప్రజల ముందుకు తీసుకెళ్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని, కాంగ్రెస్ పార్టీ మాట తప్పే పార్టీ కాదని అన్నారు. జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ నియోజక వర్గంలో వెనుకబాటు తనానికి తండ్రి, కొడుకులు ఇద్దరు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ పాలన కొనసాగిస్తున్న శాసన సభ్యుల్ని శాశ్వతంగా జర్మనీకి పంపించాలని ప్రజలను కోరారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎఐసిసి మాజీ కార్యదర్శి నేరెళ్ల శారదతోపాటు వివిధ మండలాల అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి బూత్ స్థాయిలో కలిసి పనిచేయాలి

**కోరుట్ల, ప్రభాతవార్త:** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిని గెలిపించేందుకు ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు కలిసి పనిచేయాలని యవాత్మమాల్ ఎమె మ్మెల్యే, మాజీ మంత్రి మదన్ ఎర్మర్ అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన ఎమె మ్మెలే ప్రవాస్ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త పనిచేస్తే ఖచ్చితంగా ఎన్నికల్లో గెలుస్తారన్నారు. ఇప్పటి నుండి వచ్చే ఎన్నికల వరకు అందరూ ప్రత్యేకంగా సమయం కేటాయించి పార్టీ గెలుపుకై కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ సుఖేందర్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్, జెఎన్.వెంకట్, సాంబారు ప్రభాకర్, సునీతాదేవి, పార్లమెంట్ కోకన్వీనర్ సదాశివ్, మాజీ మున్సిపల్ చైర్మెన్ శీలం వేణుగోపాల్, పార్టీ మండలాధ్యక్షుడు, జిల్లా పదధికారులు, ప్రజాప్రతినిధులు, శక్తి కేంద్ర ఇంచార్జీలు, అన్ని మోర్చాల అధ్యక్షులు పాల్గొన్నారు.



# నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాన రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని రాజీవ్ చౌక్ వద్ద గల రాజీవ్ గాంధీ విగ్రమానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సాంకేతిక రంగానికి బీజం వేసి యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీదే అని అన్నారు. వారి ఆశయ సాధన కోసం నిరంతరం కంకణ బద్దులమై పని చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యుల అంజన్‌కుమార్, మాచర్ల ప్రసాద్, దన్న సింగ్, ఎండి.తాజ్, శ్రవణ్ నాయక్, షబానా మహమ్మద్, ముల్కల కవిత, శకుంతల, ఎగ్గడి శారద, లింగంపల్లి బాబు, కుర్ర పోచయ్య, దండి రవీందర్, జీడి రమేష్, ఖంరోద్దీన్, అబ్దుల్ రెహ్మాన్, ముక్క భాస్కర్, పోరండ్ల రమేష్, లయాక్, సలీమొద్దీన్, మహమ్మద్ భారీ, సిరాజొద్దీన్, నీహాల్ అహ్మద్, సుంకరి గణపతి, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, ఇమామ్, అజ్మత్, రాజ్‌కుమార్, బషీర్, ఖలీల్, దిలీప్‌కుమార్, కీర్తి కుమార్, తమ్మడి ఎజ్రా, హనీఫ్, ముల్కల యోనా, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# రేప్ కేసును తప్పుదోవ పట్టిస్తే ఎవ్వరినీ వదిలి పెట్టం

- దిశ కంటే దారుణమైన కేసులో నిర్లక్ష్యం - ఏ ఆధారాలతో ఆత్మహత్యగా ధ్రువీకరించారు
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేష్ రెడ్డి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** గ్యాంగ్ పేర్ జరిగి మైనర్ బాలిక మరణిస్తే ఆత్మహత్యగా ప్రకటించడం విడ్డూరంగా ఉందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టె ముక్కుల సురేష్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ రెడ్డి మాట్లాడుతూ అప్పన్నపేట శివారులోని వెంచర్లో గ్యాంప్ రేప్‌కు గురై మరణించిన హిందూ మైనర్ బాలిక మృతిపై అనుమానాలు ఉన్నాయని సందేహ పడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆడపిల్లలపై అరాచకాలు జరిగితే కనీస న్యాయం కూడా జరగని పరిస్థితి దాపురించిందని ఆరోపించారు. దిశ కంటే పెద్ద నేరం జరిగితే, కేసును నీరు గార్చాలని పోలీసులు ప్రయత్నించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసు వివరాలను అత్యంత రహస్యంగా ఎందుకు ఉంచుతున్నారని, వైద్యులు ఇచ్చిన పోస్టు మార్టం రిపోర్టులు ఎలా లీక్ అయ్యాయని, మందుల దుకాణంలోని సిసి పుటేజీలో తేదీ, సమయం వంటి వివరాలు ఎందుకు లేవని ప్రశ్నించారు. మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన అమ్మాయి ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలను ఎందుకు వెల్లడించడం లేదని అన్నారు. రేప్ జరగలేదంటున్న పోలీసులు పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారని అన్నారు. హిందూ బాలికపై అత్యాచారం జరిగితే కనీసం బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఖండించకపోవడం వారి నీచ రాజకీయానికి పరాకాష్ట అని దుయ్యబట్టారు. కేసును నీరు గార్చాలని ప్రయత్నిస్తే ఎవ్వరినీ వదిలి పెట్టబోమని, ఈ ఘటనపై ఉన్నతాధికారులతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు ఉనుకొండ శ్రీధర్, వైద తిరుపతి, కందునూరి ప్రమోద్, తూముల రవితేజ, ఫయాజ్, మోసంపల్లి శ్రీధర్, మోర మనోహర్, బండి శ్రీనివాస్, రేండ్ల వేణు, రావిశెట్టి కుమార్, యాతం అనిల్ కుమార్, ఠాకూర్ ప్రవీణ్‌సింగ్ తదితరులున్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

- రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలి



**ముత్తారం, ప్రభాతవార్త:** భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల మాజీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పిలుపునిచ్చారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముత్తారం మండలం కేంద్రంలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల మాజీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో యువతను ప్రోత్సహిస్తూ 18 సంవత్సరాలకే ఓటు హక్కును కల్పించిన ఘనత స్వర్గీయ రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. ప్రపంచ దేశాలతో సమానంగా భారత దేశాన్ని నేడు సాంకేతిక రంగం ఇంతగా అభివృద్ధి చెందడంలో ఆనాడు రాజీవ్ గాంధీ తీసుకున్న విప్లవాత్మకమైన నిర్ణయాలే కారణమని అన్నారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, నాయకులు బక్కతట్ల కుమార్, చెలుకల జితేందర్, బుర్ర రవీందర్, అలగం సంపత్, కశివోజ్జుల శ్రీనివాస్, కోల విజయ్, గుడి రాములు, మూగ రవీందర్, అకోజు అశోక్, బైరి రాజు, తోడేటి శశి కుమార్, లక్కం రాజు, కాట్ల దేవేందర్, బక్కతట్ల వినీత్, వినయ్, గాదం నాగరాజు తదితరులున్నారు.

# సంస్కరణల సృష్టికర్త రాజీవ్‌గాంధీ

**కోరుట్ల, ప్రభాతవార్త :** భారతదేశ ప్రధానిగా ఎన్నో సంస్కరణలు చేసి సంస్కరణల సృష్టికర్తగా పేరుపొందిన గొప్ప నాయకులు రాజీవ్‌గాంధీయని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. పట్టణంలోని జువ్వాడి భవన్‌లో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్‌గాంధీ దేశ నిర్మాణంలో ఎనలేని సేవచేశారని, కంప్యూటర్ టెక్నాలజీ బా ్యంకులు, యువతకు ఉపాధి, బడుగు, బలహీన వర్గాలకు, ముస్లీం మైనార్టీలకు, ఆదివాసీలకు ఎన్నో రకాలుగా ప్రభుత్వంలో భాగస్వామ్యం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు నయీం, మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, మల్లాపూర్ అధ్యక్షుడు పు ంద్ర శ్రీనివాస్‌రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు వసీం, మాజీ కౌన్సిలర్ ఖయ్యూం, పట్టణ కార్యదర్శులు మ్యాకల నర్సయ్య, దండవేని వెంకట్, ఎంబేరి సత్యనారాయణ, యూత్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి, ముజిబిత్, గంగాధర్, లక్ష్మణ్, జబ్బార్, శ్రావణ్ పాల్గొన్నారు.

**కథలాపూర్‌లో...:** భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మండలంలోని దుంపేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ చిన్నవయస్సులోనే ప్రధానమంత్రి అయి దేశంలో గ్రామాలే పట్టుకొమ్మలుగా భావించి నిధులు నేరుగా ఇచ్చే జీవో తెచ్చాడన్నారు. ఈ కార్య క్రమంలో మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.అజీం, నాయకులు అల్లకొండ లింగాగౌడ్, ఎంపీటీసీ పులి శిరీషహరిప్రసాద్, ఆకుల సంతోష్, తిరుపతిరెడ్డి, శ్రీహరి, ప్రేమ్‌కుమార్, గంగనర్సయ్య పాల్గొన్నారు.



## కరీంనగర్ వార్త

# అసమ్మతి గళాలను నొక్కేసే యత్నాలు ఎంత మాత్రమూ సమర్ధనీయం కాదు

- సూర్జీత్ భవన్‌పై పోలీసుల దాడి ఎమర్జెన్సీని తలపిస్తుంది
- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** మోడీ సర్కార్ ఆదేశాలతో ఢిల్లీ పోలీసుల అత్యుత్సాహంతో హరికిషన్ సింగ్ సుర్జిత్ భవనంలో వి20 సమ్మిట్ జరగకుండా గేటు తాళాలు వేసి లోపల ఉన్నవారు వెళ్లిపోవాలని హెచ్చరిక జారీ చేయడం ఎమర్జెన్సీని తలపిస్తుందని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అసమ్మతి గళాలను నొక్కేసే ఇలాంటి యత్నాలు ఎంత మాత్రమూ సమర్ధనీయం కాదు అని, అవాంఛనీయం కూడా అని అన్నారు. ప్రైవేటు భవనాల్లో ఇటువంటి సమావేశాలు లేదా సెమినార్లు జరుపుకోవడానికి ఏ పోలీసు అనుమతి అవసరం లేదని, మోడీ ఆదేశాలతో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారని, పోలీసుల నిరంకుశ చర్యను వామపక్ష, ప్రజాస్వామ్య, ప్రగతిశీల, అభ్యుదయ, మేధావి వర్గాలు తీవ్రంగా ఖండించాలన్నారు. రాజధానిలో చర్చలు, సెమినార్లు నిర్వహించుకునేందుకు పౌరులకు గల ప్రజాస్వామ్య హక్కులతో ఢిల్లీ పోలీసుల ద్వారా జోక్యం చేసుకునే ప్రయత్నాలను మోడీ ప్రభుత్వం తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు.

# కరీంనగర్ బిజేపీ అసెంబ్లీ కో.ఆర్డినేటర్‌లుగా బాస సత్యనారాయణరావు, గుగ్గిల్లపు రమేష్

**కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కో.ఆర్డినేటర్‌లుగా బాస సత్యనారాయణరావు, గుగ్గిలపు రమేష్‌లు నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆదివారం సాయంత్రం నియామకపు ఉత్తర్వుల ప్రకటన జారీ చేశారు. కరీంనగర్ అసెంబ్లీ పరిధిలో పార్టీ సంస్థాగత నిర్మాణం, అభివృద్ధి కొరకు కృషి చేసి, రాబోయే ఎన్నకల్లో కరీంనగర్ బిజేపీ అసెంబ్లీ అభ్యర్థి గెలుపు కొరకు బాస సత్యనారాయణరావు, గుగ్గిల్లపు రమేష్‌లు కృషి చేయాలని ప్రకటనలో ఆకాంక్షించారు.

# పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బిసి, ఈబిసి, వికలాంగులు, మైనారిటీ విద్యార్థినీ, విద్యార్థులు 2023-24 విద్యా సంవత్సరంలో పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌లకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి యం.నాగలైశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు అందరూ ఈ పాస్ వెబ్‌సైట్ ద్వారా డిసెంబర్ 31లోగా రిజిస్టర్ చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, లోకల్ విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం కల్పించడం జరిగిందని, కళాశాల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలలోని విద్యార్థినీ, విద్యార్థులు అందరూ స్కాలర్ షిప్‌లు పొందేందుకు, దరఖాస్తు చేసుకునేందుకు ప్రోత్సహించాలని ఆయన కోరారు.

# బొమ్మనపల్లిలో పల్లె పల్లెకు బీసీ చైతన్య యాత్ర

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ఆదివారం రోజున పల్లె పల్లెకు బీసీ చైతన్య యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించినట్లు బీసీ సంక్షేమ సంఘం, హుస్నాబాద్ నియోజికవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొదటి సారిగా అధికారంలోకి వచ్చినప్పుడు సమగ్ర కుంటుంబ సర్వే ద్వారా పశువులు, గొర్లు, కోళ్ళు, పందుల లెక్కలు చెప్పారు కానీ బీసీ జనాభా లెక్కలు మాత్రం చెప్పలేదని, బీసీల లెక్క చెబితే తెలంగాణ అసెంబ్లీలో సగం సీట్లు అడుగుతారని రాజకీయ కుట్రలో భాగంగానే చెప్పలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీకి చిత్తశుద్ధి, బీసీల మీద ప్రేమ ఉంటే మెజారిటీ ఓట్లు ఉన్న బీసీలకే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దేశిని రాజయ్య, తాళ్ళపెల్లి రాజమల్లు, దరిపెల్లి నాగరాజు, పులి దేవేందర్, కొమురె పరశురాములు, పడాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# బాల వికాస ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**- డాక్టర్ తేజస్వీని, బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన**

జమ్మికుంట, ప్రభాత వార్త:



వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుని వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని డాక్టర్ తేజస్వీని, బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన గ్రామస్థులకు సూచించారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీ లోని ధర్మారం గ్రామంలో హన్మకొండ లక్ష్మి నరసింహ హస్పటల్ వైద్యులతో కలిసి బాలవికాస ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. లక్ష్మి నరసింహ హస్పటల్ వైద్యులు 250 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. లక్ష్మి నరసింహ హస్పటల్ డాక్టర్లు తేజస్వీని, బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన లు మాట్లాడుతూ.... వానకాలంలో వ్యాపించే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వానకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకరమైన వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ప్రజలు తమ పరిసర ప్రాంతాలలో నీటి విలువ ఉండకుండా చూసుకోవాలని, అనునిత్యం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో పిల్లలకు వృద్ధులకు ఎక్కువగా అంటువ్యాధులు సోకే అవకాశాలు మెండుగా ఉంటాయని ఒకరి నుండి మరొకరికి వ్యాధులు సోకకుండా ఉండేందుకు సామాజిక దూరాన్ని పాటిస్తూ ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటిస్తూ ఏమైనా వ్యాధీ లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని వారు సూచించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో వర్షపు నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని నీరు నిల్వ ఉన్నట్లయితే వాటిల్లో దోమలు అధిక మొత్తంలో గుడ్లు పెట్టి వాటి సంతాన ఉత్పత్తిని పెంచుకుని వ్యాధులకు కారకాలుగా మారే ప్రమాదం ఉందని అలా జరగకుండా ఎప్పటికప్పుడు తమ ప్రాంతాలలలో పారిశుద్ధ్యం కార్యక్రమాలను నిర్వహించుకుంటూ ప్రజల ప్రాణాలను రక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బొంగోని వీరన్న, మారెపల్లి బిక్షపతి, హన్మకొండ లక్ష్మినరసింహ ఆసుపత్రి వైద్యులు తేజస్వీని, పిఆర్ఓలు సుభాష్, బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, కో ఆర్డినేటర్లు సంధ్య, సరోజన, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

# ఆనాథ పిల్లలకు చేయూత అందించిన పిపి కనుకుల సంజీవ రెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త:




జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని కొత్తపల్లిలో గల స్పందన అనాథ ఆశ్రమంలోని అనాథ పిల్లలకు కరీంనగర్ కోర్టులో విధులు నిర్వహిస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ కనుకుల సంజీవ రెడ్డి నిత్యావసర వస్తువులు అందజేసి చేయూతనందించారు. కొత్తపల్లిలోని స్పందన అనాథ ఆశ్రమంలోని అనాథ పిల్లలకు బకెట్లు, చిరుచాపలు, 3 క్వింటాళ్ళ బియ్యాన్ని అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అనాథ పిల్లలకు ఏదన్నా సహాయం చేయాలని ఆశ్రమ నిర్వాహకుడు వీరస్వామిని అడగగా పిల్లలకు స్నానానికి బకెట్లు, చిరుచాపలు అవసరమని తెలపడంతో పిల్లలకు అవసరమైన వస్తువులతో పాటు బియ్యాన్ని అందించడం జరిగిందని చెప్పారు. అనాథ పిల్లలను చేరదీసి సొంత పిల్లలలాగ చూసుకుంటూ చదువులు చెప్పిస్తున్న వీరస్వామిని ఆయన అభినందించారు. ఇక ముందు కూడా పిల్లలకు ఏమన్నా అవసరాలు ఉంటే తీర్చుతానని హామీ ఇచ్చారు.

# అఖిల భారత యాదవ మహాసభకు వెయ్యి మందిని తరలించాలి

ఓదెల, ప్రభాత వార్త:



అఖిల భారత యాదవ మహాసభకు వెయ్యి మందిని తరలించాలని యాదవ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. అఖిల భారత యాదవ మహాసభలను పురస్కరించుకుని ఆది వారం యాదవ సంఘం ముఖ్య నాయకుల సమావేశాన్ని యాదవ సంఘం మండల అధ్యక్షులు కావటి రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఓదెల మండల కేంద్రంలోని మల్లిఖార్జున ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అఖిల భారత యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేందర్ యాదవ్ , ఉపాధ్యక్షులు నర్సింగ్ యాదవ్, యాదవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తిరుపతి యాదవ్, జడ్పిటిసి గంట రాములు యాదవ్‌లు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ.... యాదవులంతా ఏకతాటపై ఉండాలని ఆగస్టు 23న పెద్దపల్లి నందన గార్డెన్ లో జరుగు శతాబ్ధి ఉత్సవాలకు కుల బంధువులు అందరూ ఓదెల మండలం నుండి వెయ్యి మంది హాజరుకావాలని, ఈ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా యాదవులు గ్రామాలలో సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు కాకుండా ఎమ్మెల్యే స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షులు కావటి రాజు యాదవ్, ఉపాధ్యక్షులు బుచ్చన్న యాదవ్, ఐలయ్య యాదవ్, ఉప సర్పంచులు గ్యారవేణి నాగరాజ్ యాదవ్, వంగ శ్రీనివాస్ యాదవ్, వేల్పుల ఐలయ్య యాదవ్, వార్డు సభ్యులు ఐలయ్య, వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. చిరు వ్యాపారస్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడెపు సారంగపాణి మాట్లాడుతూ.... ఆనాడు దేశం కోసం ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ ప్రాణాలు అర్పించడం జరిగిందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం పనిచేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని తన ఆశయ సాధన కోసం మనమందరం ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూదరి శివ కుమార్ గౌడ్, జిల్లా మాజీ ఫిషర్ చైర్మన్ పింగిళి రాకేష్, జిల్లా ఎస్‌టి సెల్ ఉపాధ్యక్షులు మానపాటి సూర్య, చంచల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79వ జయంతి వేడుకలు

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆనాడు దేశం కోసం ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ ప్రాణాలు అర్పించడం జరిగిందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం పనిచేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని తన ఆశయ సాధన కోసం మనమందరం ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు తూము జలపతి, రుద్రంగి గ్రామశాఖ అధ్యక్షులు సామ మోహన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు తర్రె మనోహర్, డిసిసి కార్యదర్శి చేలుకల తిరుపతి, తార లింగం, వార్డు మెంబర్లు పల్లి గంగాధర్, పిడుగు లచ్చిరెడ్డి, గండి నారాయణ, గుగ్గిల్లా వెంకటేష్, అభిలాష్, మనోజ్, దావాలా రవి, సిరికొండ రవీందర్, సనుగుల గంగాధర్, పూదరి మహిపాల్, పుట్టుకపు మహిపాల్ రెడ్డి, అల్లూరి సంతోష్ రెడ్డి, ఇప్ప మహేష్, దయ్యాల శ్రీనివాస్, అక్కెనపల్లి శ్రీనివాస్, పడాల శ్రీనివాస్, గండి అశోక్, బోండ్ల సత్తయ్య, సిర్రం అంజయ్య, కట్కూరి అంజయ్య, ఆకుల మనిసాయి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాల్యమిత్రుడికి ఘన నివాళి అర్పించిన నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు)

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



తనతో పాటు గురుకుల పాఠశాలలో చదువుకున్న తన బాల్య మిత్రుడు పిట్టల రమేష్ అనారోగ్యంతో శనివారం హైదరాబాద్ హస్పటల్ లో మృతి చెందగా ఆదివారం వారి స్వగ్రామం సైదాపూర్ మండలం ఘణపూర్ గ్రామంలో పిట్టల రమేష్ పార్ధీవదేహానికి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ... బాల్యం నుండి నేటి వరకు అందరితో అన్యోన్యంగా ఉంటూ అందరిని నవ్విస్తూ, ఆర్థికంగా, సామాజికంగా ఎదిగే వయసులో రమేష్ మృతి చెందడం చాలా బాధాకరమని, వారి కుటుంబానికి హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ బాబు దళిత బంధు, గృహ లక్ష్మి పథకాలు మంజూరు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:

స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఆదివారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హుస్సేన్ మాట్లాడుతూ.... ఆనాడు దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ లు ప్రాణాలు అర్పించారని అన్నారు. వారి హయంలో టెక్నాలజీ ప్రారంభమైందని, ప్రతి కార్యకర్త వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజిరెడ్డి, జయపాల్ రెడ్డి, మధుకర్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.



# దేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ప్రధాని మోడీ ప్రయత్నం

**- మహారాష్ట్ర ఎమ్మెల్యే రాణా జగదీష్ సిన్హా పాటిల్**

**- బిజెపి రామగుండం నియోజక వర్గ స్థాయి సమావేశం**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ప్రపంచంలోనే దేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రయత్నం చేస్తున్నారని మహారాష్ట్ర ఎమ్మెల్యే రాణా జగదీష్ సిన్హా పాటిల్ అన్నారు. బిజెపి రామగుండం అసెంబ్లీ కన్వీనర్ పిడుగు క్రిష్ణ ఆధ్వర్యంలో స్థానిక మేదరబస్తీలోని శ్రీనివాస రెసిడెన్సీలో బిజెపి రామగుండం నియోజక వర్గ స్థాయిసమావేశం ఆదివారం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రాణా జగదీష్ సిన్హా పాటిల్, మాజీ ఎమ్మెల్యే సొమారపు సత్యనారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాణా జగదీష్ సిన్హా పాటిల్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ఎంతో పురోభివృద్ధి సాధించిందని అన్నారు. ఇదే తరహా పాలన తెలంగాణలో అందాలంటే రానున్న ఎన్నికల్లో బిజెపి పార్టీ ఆదరించాలని కోరారు. బిజెపి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రామగుండం నియోజక వర్గంలో ఆర్ఎఫ్‌సిఎల్‌ను పునర్ ప్రారంభించిందని, సింగరేణిలో 49శాతం పెట్టుబడి పెట్టిందని, రామగుండం రైల్వే బ్రిడ్జీ నిర్మించిందని, రామగుండం రైల్వే స్టేషన్ పునరాభివృద్ధికి 26.50 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు వడ్డెపల్లి రాంచందర్, సొమారపు లావణ్య అరుణ్ కుమార్, దుబాలి లలితా మల్లేష్, రాపోలు కుసుమ కుమారి, కోదాటి ప్రవీణ్, జనగామ రాజలింగం, పత్తి సంజీవ్, మిట్టపల్లి సతీష్, డేవిడ్ రాజ్, తూం చంద్రశేఖర్ గౌడ్, సంపంగి శ్రీను, జూపూడి అమరేశ్వర రావు, సాగి కిషన్ రావు, మామిడి రాజేష్, రాచకొండ కోటేశ్వర్ తదితరులున్నారు.

# కాంగ్రెస్‌తోనే అందరికీ అందుబాటులో పాలన

**- జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్‌తోనే అందరికీ అందుబాటులో పాలన ఉంటుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. 1వ డివిజన్‌కు చెందిన యువకులు గురువారం కాంగ్రెస్ మాజీ కార్పొరేటర్ ఈసంపల్లి అంజులు, బల్వాన్‌సింగ్ ఆధ్వర్యంలో సతీష్, సమ్మయ్య, మహేష్, గోపాల్, సదానందం, బొల్లా రాజ్‌కుమార్, శివాజీతోపాటు మరో 50 మంది కాంగ్రెస్ పార్టీలోచేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కెసిఆర్ ప్రభుత్వం మాయ మాటలు చెబుతూ పాలన కొనసాగిస్తుందని, ఇక ప్రజలు కూడా నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఈదునూరి హరిప్రసాద్, మొహమ్మద్, పెండ్యాల మహేష్, నజీం, యుగేంధర్, రెశెట్టి సతీష్, గౌస్ బాబా తదితరులున్నారు.

# రైస్ మిల్లర్ల దౌర్జన్యాన్ని అరికట్టాలి

**- తెలంగాణ లారీ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



రైస్ మిల్లర్ల దౌర్జన్యాన్ని అరికట్టాలని, మిల్లర్ల లారీ అసోసియేషన్‌ను వెంటనే రద్దు చేయాలని, లేని యెడల రాష్ట్ర స్థాయిలో ఆందోళన చేపడుతామని తెలంగాణ లారీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొయ్యడ సుధాకర్ గౌడ్ హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలోని రైస్ మిల్ అసోసియేషన్ కార్యాలయం పక్కన లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 5వ రోజు దీక్షా శిబిరాన్ని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సందర్శించి, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ స్థానిక రైస్ మిల్లు యాజమానులు నూతనంగా లారీ అసోసియేషన్ ఏర్పాటు చేయడం విడ్డూరమని, ఆనాడు తెలంగాణ ఉద్యమంలో లారీ అసోసియేషన్ కీలక పాత్ర పోషించిందని, తెలంగాణ ఏర్పడితే స్థానికులకు మెండుగా ఉపాధి లభిస్తుందని ఉద్యమంలో పాల్గొని, సంపూర్ణ బంధుతో లారీలు నడపక నష్టపోయామని, తెలంగాణ వస్తే మా హక్కులు మాకే వస్తాయని, ఉపాధి దొరుకుతుందని కలలు కన్నామని అన్నారు. నేడు రైస్ మిల్లర్లు ఆంధ్ర లారీలకే ఉపాధి కల్పిస్తున్నారని, ధనార్జనే ధ్యేయంగా స్థానిక లారీ యాజమానులపై అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. లారీ ఓనర్స్ అసోసియేషన్‌లో 70 శాతం డిగ్రీ, పిజి చదువుకున్న వారేనని, లారీల ద్వారా 300 కుటుంబాలకు ఉపాధి దొరుకుతుందని, నిరసన ఉద్యమంతో వీధిలో పడ్డారని తెలిపారు. రైస్ మిల్లర్లు సమన్వయంతో సమస్య పరిష్కరించాలని, లేని యెడల సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, గంగుల కమలాకర్, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా లారీ డ్రైవర్ ఓనర్స్ అసోసియేషన్ నిరసనతో 3వేల మంది ఉపాధి కోల్పోయి వీధిన పడ్డారని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని రైస్ మిల్లర్లు సంప్రదింపులు జరపాలని డిమాండ్ చేస్తున్నామని, వారికి రాష్ట్రంలోని 130 సంఘాలు సంపూర్ణ మద్ధతు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా లారీ అసోసియేషన్ అధ్యక్షుడు ఫయాజోద్దీన్, మున్సిపల్ కౌన్సెలర్ గుర్రాల శ్రీనివాస్, లారీ అసోసియేషన్ అధ్యక్షుడు కంకణాల తిరుపతి, ప్రధాన కార్యదర్శి నగునూరి నాగరాజు, కోశాధికారి కలవేణ సతీష్, ఉపాధ్యక్షుడు రమేష్ రావు, జాపతి రాజిరెడ్డి, శ్యాంసుందర్, రాకేష్, ఆంజనేయులు, పొన్నం శ్రీనివాస్, చందు, నోముల రాజిరెడ్డి, పూసాల సురేష్‌తోపాటు లారీ డ్రైవర్లు, ఓనర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బిసి సెల్ మండల అధ్యక్షునిగా పోశాలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షుడిగా మండలంలోని మియాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మేకల పోషాలు యాదవ్‌ను నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పోషాలు మాట్లాడుతూ మండలంలోని బిసి కులస్తులందరినీ ఏకతాటికపైకి తీసుకు వచ్చి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం రానున్న ఎన్నికలలో పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి విజయ రమణ రావు గెలుపు కోసం నిరంతరం పని చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సంక్షేమ వసతి గృహంలో సకల సౌకర్యాలు

చందుర్తి, ప్రభాతవార్త.



సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చందుర్తి ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహాధికారి రవీంద్ర స్వామి అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృమ విద్యార్థులకు ఆదివారం చికెన్ బిర్యానీ వడ్డించినట్లు వార్డెన్ రవీంద్ర స్వామి తెలిపారు. సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు ప్రతీ రోజూ అల్పాహారం, పాలు, సాయంత్రం స్నాక్స్ అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే ప్రతి ఆదివారం చికెన్ బిర్యానీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# పెద్దపల్లి వార్త

## రాజీవ్ గాంధీ చేసిన సేవలు ఎనలేనివి

గోదావరిఖని, ప్రభాతవార్త.



దేశానికి ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలు ఎనలేనివని కాంగ్రెస్ నాయకులు అన్నారు. దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 79వ జయంతి వేడుకలను యువజన కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు కౌటం సతీష్ ఆధ్వర్యంలో స్థానిక జిఎం ఆఫీస్ సమీపంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ పేదల పెన్నిధని, దేశంలో టెలికాం, కంప్యూటర్, ఐటి విప్లవానికి పునాది వేసిన విజనరీ లీడర్ అని అన్నారు. దేశం కోసం ప్రాణాలను అర్పించిన నిజమైన దేశభక్తుడని కొనియాడారు. రాజీవ్ ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త, నాయకుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు మాదరబోయిన రవి కుమార్, గాదం విజయానంద్, కాల్వ లింగస్వామి, తాళ్లపల్లి యుగేంధర్, గట్ల రమేష్, బొమ్మక రాజేష్, సుతారి లక్ష్మణ్ బాబు, తిప్పారపు శ్రీనివాస్, నాయిని ఓదెలు, కొప్పుల శంకర్, ఉమ్మెంతల దేవేందర్ రెడ్డి, మేకల పోశం, యాకుబ్, గఫూర్, బూర్ల శ్రీనివాస్‌తోపాటు తదితరులున్నారు.

## రామగుండం లయన్స్ క్లబ్ అల్పాహారం పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు తానిపర్తి విజయలక్ష్మి, సెక్రటరీ బంక కళావతి ఆధ్వర్యంలో ఎన్టీపీసీ వార సంతలో ఆదివారం ఉచిత అల్పాహారం పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా మల్టీపుల్ కౌన్సెల్ మాజీ చైర్మన్ గుర్రం శ్రీనివాస్ రెడ్డి హాజరై సుదూర ప్రాంతాల నుంచి చిరు వ్యాపారులు, కూలీలు వస్తారని వారిని దృష్టిలో పెట్టుకొని అల్పాహారం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో క్యాబినెట్ సెక్రటరీ మంద వెంకట్ రెడ్డి, సీనియర్ లయన్స్ సభ్యులు మేడిశెట్టి గంగాధర్, బంక రామస్వామి, తిలక్ చక్రవర్తి, కజాంపురం రాజేందర్, మనోజ్‌కుమార్ అగర్వాల్, బేణిగోపాల్ త్రివేది తదితరులున్నారు.

## మానవత్వం చాటుకున్న కందుల సంధ్యారాణి

గోదావరిఖని, ప్రభాతవార్త.



పోతనకాలనీ వద్ద రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొని గాయ పడ్డ ప్రమాద బాధితున్ని హుటా హుటిన ఆసుపత్రికి తరలించచి మానవత్వం చాటుకున్నారు పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి, తలకు గాయమై తీవ్ర రక్తస్రావంతో రోడ్డు మీద పడి ఉన్న కుమారస్వామి అనే వ్యక్తిని జడ్పిటిసి కందుల సంధ్యారాణి తన సొంత కారులో సింగరేణి ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, స్వయంగా తానే దగ్గర ఉండిచికిత్స అందేలా చూశారు. బాధితుడు సింగరేణి సిహెచ్‌పిలో ఉద్యోగం చేస్తున్నాడు. మానవత ం చాటుకున్న జడ్పిటిసి సంధ్యారాణిని పలువురు అభినందించారు.

# పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలి

జన్నారం, ప్రభాతవార్త



పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా మరింత ఎదగాలని, కలిసికట్టుగా సమాజం కోసం ఉద్యమించాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గాదాసు బాపు, రాజకీయ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వొడ్నాల శ్రీనివాస్ అన్నారు. అఖిల భారత పద్మశాలి సంఘం తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం సంయుక్తంగా సెప్టెంబర్ 3వ తేదీన సరూర్ నగర్ స్టేడియం, హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న పద్మశాలి రాజకీయ శంఖారావం పోస్టర్లను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయంగా ఎదిగినప్పుడే వారి సమస్యలు పరిష్కారమ వుతాయని అన్నారు. రాష్ట్రంలో 50లక్షల పైచిలుకు పద్మశాలీలు ఉన్నారని కానీ వారంతా అన్ని రకాలుగా అణచివేతలకు గురవుతున్నారని అన్నారు. పద్మశాలీల ఆత్మగౌరవం కాపాడుకో వడానికి అందరు ,ఐతన్యవంతులై కదం తొక్కాల్సిన అవసరం ఉందన్నారు. మన ఓటు మన సీటు, మన వాటా ప్రకారం పద్మశాలీలకు అసెంబ్లీ సీట్లు కేటాయించాలని వివిధ పార్టీలకు అల్టీమేటం జారీ చేయనున్నట్లు తెలిపారు. చేనేత కార్మికుల హక్కుల సాధన ఉద్యమించిన కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. పద్మశాలీలకు, చేనేత కార్మికులకు ప్రభుత్వం తరుపున రావాల్సిన సంక్షేమ పథకాలను వెంటనే అందివ్వాలని డిమాండన చేశారు. చేనేత రంగానికి ప్రత్యేక ప్యాకేజిని ప్రకటించాలనే డిమాండ్‌న పొందుపరచనున్నట్లు తెలిపారు. పద్మశాలీలు కుటుం బానికి ఒక్కరి చొప్పున సభకు హాజరై విజయవంతం చేయా లని కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లా గౌరవాధ్యక్షులు గడ్డం సుధాకర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి చిలువేరు సదానందం, జన్నారం మండ లాధ్యక్షులు చెట్టిపెల్లి గంగయ్య, మంచాల సారంగపాణీ, దశరథం, అయ్యోరి వీరయ్య, వాసాల రాజేశం, దోమల భాస్కర్, గాజర్ల రాజన్న, చెట్టిపెట్టి కృష్ణ, లచ్చన్న, రవి, మోర మల్లేష్, రాజేశం, వాసాల శ్రీనివాస్, పొన్నం సిద్ధు, జిల్లా కార్యదర్శి నల్ల రవి, నస్పూర్ ఉపాధ్యక్షులు దేవసాని నాగరాజు, జైపూర్ మండలాధ్యక్షులు వేముల మల్లేష్, బిల్లా భూమన్న తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వర్‌రెడ్డి చేస్తున్న ఆమరణ దీక్షకు సంఘీభావం తెలిపిన మోహన్‌రావు పటేల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఏలేటి మహేశ్వ ర్‌రెడ్డి నిర్మల్ మున్సిపాలిటీ కొత్త మాస్టర్‌ప్లాన్ రద్దుకై చేపట్టిన ఆమరణ నిరాహా రదీక్షకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్‌రావు పటేల్ సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తన స్వలాభం కోసమే 220 జీవో ద్వారా కోటాను కోట్ల రూపాయలను అక్రమంగా సంపాదించడానికి ఈ సరికొత్త మాస్టర్‌ప్లాన్‌ను అమలు చేశారని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రావు పటేల్ వెంట సుభాష్ పటేల్, ముత్యంరెడ్డి, కౌన్సిలర్ దిలీప్, రాథోడ్ సాయినాథ్, తదితరులు ఉన్నారు.

## అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ కోర్ కమిటీ సభ్యుడిగా భాస్కర్ల రాజేశం ఎన్నిక

నస్పూర్, ప్రభాతవార్త



అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ కోర్ కమిటీ సభ్యుడిగా మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణానికి చెందిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధికార ప్రతినిధి భాస్కర్ల రాజేశంను ఎంపిక చేసినట్లు జాతీయ అధ్యక్షుడు అయ్యప్ప దాసు ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర ఏబీఏపీ అధ్యక్షుడు బేతి తిరుమల్ రావు, ప్రధాన కార్యదర్శి పుల్లం రాజుల భాస్కర్ల రాజేశంకు లేఖ అందించారు. ఏబీఏపీ జాతీయ కేంద్ర స్థాయిలో తీసుకునే నిర్ణయాల పై కోర్ కమిటీలో చర్చించి మెజారిటి సభ్యుల ఆమోదం మేరకు జాతీయ కమిటీ నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా భాస్కర్ల రాజేశం మాట్లాడుతూ అయ్యప్ప సేవకునిగా తనను గుర్తించి ఏబీఏపీ జాతీయ కోర్ కమిటీ(సమితి)కి ఎంపిక చేసిన జాతీయ అధ్యక్షుడు అయ్యప్ప దాస్, ప్రతిపాదించిన ఏపీ, తెలంగాణ కోఆర్డినేటర్ రాచర్ల రమేష్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల్ రావు, ప్రధాన కార్యదర్శి పుల్లం రాజులకు కృతజ్ఞతలు తెలిపారు. అయ్యప్ప ధర్మ ప్రచారానికి తన వంతు కృషి చేస్తానని, జిల్లాలో ఏబీఏపీ అభివృద్ధికి సేవ చేస్తానని, జిల్లాలో ఏబీఏపీ అభివృద్ధికి సేవ చేస్తానని తెలిపారు.

## రాష్ట్రంలో బిజేపిని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలి

నస్పూర్, ప్రభాతవార్త



రాష్ట్రంలో బిజేపిని అధికారంలోకి తీసుకురావడానికి బూతు స్థాయి కార్యకర్తలు కృషి చేయాలని మహారాష్ట్ర ఔసా ఎమ్మెల్యే అభిమన్యు దత్తాత్రేయ పవార్ తెలిపారు. ఆదివారం నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని వాటిని ప్రతి ఇంటికి తెలిసేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీష్ జైన్, జిల్లా ఉపాధ్యాక్షులు జివి ఆనంద్ కృష్ణ, అసెంబ్లి కన్వీనర్ తోట మల్లికార్జున్, పానుగంటి మధు, పట్టణ ప్రధాన కార్యదర్శి సదానందం, రమేష్, మిట్టపల్లి మొగిలి, మండల కమిటీ మోర్చా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ కమిటీ అధ్యక్షులుగా రాగిడి రాజు

నస్పూర్, ప్రభాతవార్త



నస్పూర్ మున్సి పాలిటీ పరిధిలోని కృష్ణాకాలనీ ఆటో యూని యన్ కమిటీ అధ్య క్షులుగా రాగిడి రాజు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఆదివారం జరిగిన సమావేశలో కృష్ణా కాలనీ ఆటో యూనియన్ నూతన కమిటీని జిల్లా ఉపాధ్యక్షులు భద్రం తిరుపతి ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. అధ్యక్షులుగా రాగిడి రాజు, గౌరవ అధ్యక్షులుగా పనస సత్తయ్య, వర్కింగన ప్రెసిడెంట్‌గా భోగే సమ్మయ్య, ఉపాధ్యక్షులుగా, మామిడి సదానందం, రాజయ్య, పసుల రాకేష్, కోశాధికారిగా బొబ్బల కుమార్, గొలుసుల రమేష్, ప్రధాన కార్యదర్శి ఎండి రహీం, గుడికందుల తిరుపతి,ప్రచార కార్యదర్శి శనిగారపు దేవరాజ్‌లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రంమలో తాళ్లపల్లి వినోద్, కొల్లూరి రాజయ్య, ఇస్మాయిల్, రాజ్‌కుమార్, ఎండి రజాక్, పుల్ల సంపత్, భోగే సమ్మయ్య, చిందం తిరుపతి, తంగేళ్ల రాజమౌళి, గుడికందుల రాంబాబు, లింగయ్య, బెడుక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

నస్పూర్, ప్రభాతవార్త



మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నస్పూర్ పట్టణంలో ఘ నంగా నిర్వ హించారు. రాజీవన గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను బలోపేతం చేయడంతో పాటు మహిళలకు రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ సురిమిళ్ళ వేను, కౌన్సిలర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు బొద్దున సంధ్యారాణి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖలీద్, పట్టణ బీసీ అధ్యక్షుడు వోడ్నాల రాజన్న, నాయకులు జల్లు మల్లేష్, దోనపెల్లి లింగయ్య, మారు మల్లయ్య, జావిద్ వెంకటేష్, అనిల్, సింగరేణి రిటైర్మెంట్ కార్మికులు, నాయకులు, కార్యక్తరలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారం ఏఐటీయూసితోనే సాధ్యం

నస్పూర్, ప్రభాతవార్త

సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం ఏఔటీయూసీతోనే సాధ్యమని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. ఆదివారం నస్పూరన పట్టణంలోని నర్సయ్య భవన్‌లో నిర్వహించిన ఏఐటీయూసి శ్రీరాంపూర్ బ్రాంచ్ 12వ మహాసభలో పాల్గొని మాట్లాడుతూ ఇతర ఏ ప్రభుత్వ రంగ సంస్థల్లో లేని విధంగా సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటా హక్కు ఏఐటీయూసీ సాధించిందని అన్నారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికైన తర్వాత కార్మిక సంఘాల విలువలు మంట కలిశాయని తెలిపారు. సింగరేణిలో రాజకీయ మితిమీరి పోయిందని, మెడికల్ బోర్డు పూర్తిగా అవినీతి మయంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి సింగరేణికి రావాలసిన బకాయిలను తక్షణమే చెల్లించాలన్నారు. టిబిజికెఎస్ కేవలం పైరవీలకు పరిమితమైందని ఆరోపించారు. రెండు పర్యాయాలు గెలిచిన టిబిజికెఎస్ కార్మికుల సమస్యలు పరిష్కరించలేదన్నారు. కేంద్రంలో బిజేపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 కోడులుగా మార్చడం సరి కాదని, సింగరేణి పరిధిలోని బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలన్నారు. గతంలో కాంట్రాక్టర్ ఓసిపిలో ఓబీ మాత్రమే తీసే వారని, నేడు బొగ్గు కాంట్రాక్టర్ చేత తీపిస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో సింగరేణి పరిస్థితి ఇబబనందికరంగా ఉంటుందని అన్ని కార్మిక సంఘాలను కలుపుకొనొ సింగరేణి సంస్థకే బొగ్గు బ్లాక్‌లు ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని తెలిపారు. తగంలో సింగరేణి సంస్థ యూనియన్ల మధ్య చర్చలు జరిగి కార్మికుల హక్కులు, సమస్యలు పరిష్కరించేవారని, కానీ టిబిజికెఎస్ గెలిచిన తర్వాత యూనియన్లతో చర్చలు జరపడం మానేసి, అంతా రాష్ట్ర ప్రభుత్వం చెప్పినట్లు చేస్తున్నారని తెలుస్తాయని, అలా కాకుండా ప్రజా ప్రతినిధులు, ముఖ్యమంత్రితో చర్చలు జరపడం ఉంటని ప్రశ్నించారు. గతంలో సింగరేణి సంస్థ ఆర్థికంగా బలంగా ఉండేదని ప్రసుత్తం కార్మికుల జీతాల కోసం బ్యాంకుల్లో అప్పులు తీసుకునే పరిస్థితి ఉందన్నారు. ఎన్టీపిపిలో కరెంటు ఉత్పత్తి ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం కరెంటు వాడుకొనొ ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని, జెన్‌కో కు సరఫరా చేస్తున్న బొగ్గుకు కూడా డబ్బును చెల్లించడం లేదన్నారు. గతంలో 44 భూగర్భ గనులు ఉంటే ప్రస్తుతం 22కు వచ్చాయని ఓసిపిల సంఖ్య ప్రస్తుతం 19 చేరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరలన సెక్రటరీలు కొరిమి రాజ్‌కుమార్, వైవి రావు,, వీరభద్రయ్య, బాజీ సైదా, కేంద్ర కార్యదర్శి ముస్కే సమ్మయ్య, సిపిఐ నాయకులు కలవేన శంకర్, రామడుగు లక్ష్మణ్, రేగుంట చంద్రశేఖర్, బ్రాంచ్ కార్యదర్శులు మోత్కూరి కొమురయ్య, కొట్టె కిషన్ రావు, జోగుల మల్లయ్య, ఏ.వేనుమాధవ్, సారయ్య, ఆప్రోజ్‌ఖాన్, ఆఫీస్ బేరర్లు, ఫిట్ కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు సమిష్టి కృషితో పనిచేయాలి

**-బిజేపి ఎమ్మెల్యే భగీరథ మురుల్యా**



బెల్లంపల్లి, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యకర్తలంతా సమిష్టి కృషితో పనిచేసి బెల్లంపల్లిలో బిజేపి జెండా ఎగురవేయాలని బిజేపి కర్ణాటక రాష్ట్రంలోని సులియా నియోజకవర్గ ఎమ్మెల్యే భగీరథ మురుల్యా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గానికి ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో భగంగా వారం రోజుల పర్యటనలో భాగంగా బెల్లంపల్లికి విచ్చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునిమంద రమేష్ అధ్యక్షతన ఆర్యవైశ్య భవన్‌లో ఏర్పాటు చేసిన బెల్లంపల్లి నియోజకర్గ స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీలో కిందిస్థాయి నుండి వచ్చిన కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని నిరుపేద కుటుంబానికి చెందిన దళిత మహిళనైన నేను ఈ రోజు ఎమ్మెల్యేను అయ్యాను అంటే అది భారతీయ పార్టీలోనే సాధ్యమని పార్టీ గెలుపు కొరకు అందరూ కలిసి పనిచేయాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రజలు బిజేపి వైపు చూస్తున్నారని బిజేపి పై నరేంద్రమోడీ ప్రభుత్వం పై ప్రజలకు విశ్వాసం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆమురాజుల శ్రీదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యాల ఏమాజీ, జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయులు, అసెంబ్లి కన్వీనర్ రాచర్ల సంతోష్ కుమార్, జాయింట్ కన్వీనర్ రాజు లాల్ యాదవ్, జిల్లా కార్యదర్శులు కే.గోవర్ధన్, మాసు రజిని, కౌన్సిలర్ అనిత యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవరెడ్డి, బిజేవైఎం జిల్లా అధ్యక్షుటు పట్టి వెంకటకృష్ణ, నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు ఇంచార్జిలు జిల్లా పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి సిఓఈ విద్యార్థుల ఉద్యోగ విజయం

**-ఇప్పటికే ఇద్దరు విద్యార్థులకు కానిస్టేబుల్స్ ఉద్యోగం వారి బాటలో మరో ముగ్గురు**

**-విజయాలకు కేరాఫ్‌గా బెల్లంపల్లి సిఓఈ**



బెల్లంపల్లి, ప్రభాతవార్త

ఉన్నత విద్యావకాశాలే కాదు ఉద్యోగాల్లో సైతం సత్తా చాటుతున్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ (సిఓఈ), బెల్లంపల్లి విద్యార్థులు ఆ క్రమంలో ఆదివారం స్టాఫ్ సెలక్షన్ కమీషన్(ఎస్సెస్సీ) ప్రకటించిన జిడి(జనరల్ డ్యూటి) కానిస్టేబుల్స్ ఉద్యోగ ఎంపిక జాబితాలో బెల్లంపల్లి సిఓఈ విద్యార్థులు ఏకంగా ముగ్గురు ఉండటం పట్ల తల్లిదండ్రుల్లో హర్షం వ్యక్తమవుతుంది. ఈ ముగ్గురు కూడా ఎలాంటి కోచింగ్ సెంటర్లకు వెళ్లకుండానే సిఓఈ అధ్యాపకుల సలహాలు, సూచనలతో ఇంటిదగ్గరే ఉండి పలు దశల్లో పరీక్షలకు హీజరుకావడం విశేషం. 2022లో వెలువడిన ఎస్సెస్సీ గిడి నోటిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకున్న రోజు నుండి సొంతంగా ప్రిపేరై 2023 జనవరిలో కంప్యూటర్ బెస్ట్ పరీక్షకు హాజర య్యారు. మే నెలలో ఈవెంట్స్‌లో ప్రతిభ చూపడంతో జూలైలో మెడికల్ టెస్టులకు అర్హత సాధించారు. అనంతరం సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ పూర్తిచేసుకొని ఆగస్టు 21 ఆదివారం ప్రకటించిన తుది ఫలితాల్లో ఉదోనయగం సాధించారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపాల్ ఐనాల సైదులు మాట్లాడుతూ ఓపికతో సాధించాలన్న లక్ష్యంతో తమ ప్రత్యేక ప్రణాళికను పాటిస్తే ఐఐటి, నీట్ వంటి ఉన్నత అవకాశాలే కాకుండా ఉద్యోగాలకు సైతం సొంతంగా ప్రిపైర్ విజయాలు సాధించవచ్చని నిరూపించిన మా విద్యార్థులను చూస్తే గర్వంగా ఉందన్నారు. చుంచు కార్తికేయ గొడిసెల అనీల్, జుజాడి నరేందర్ స్వీట్స్ పంచి అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఇప్పటికే ఇద్దరు విద్యార్థులు దనుష్ రెడ్డి, బైరాం రాజ్ కుమార్‌లు ఉద్యోగాలు చేస్తున్నారు. వారి బాటలో మరింత మంది ఉద్యోగాలు సాధించడం ఆనందాన్నిస్తుందన్నారు. బెల్లంపల్లి విద్యార్థులు ముగ్గురు ఒకేసారి ఉద్యోగాలు సాధించడం గొప్ప విషయమని సంక్షేమ గురుకులాల కార్యదర్శి డా.నవీన్ నికోలస్ ఐఏఎస్ ఫోన్ ద్వారా ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా జాయింట్ సెక్రటరీ కంభంపాటి శారద, ఓఎస్డి రంగారెడ్డి, ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి, డిసిఓ బాల భాస్కర్ విద్యార్థులను ఫోన్‌లో అభినందించారు.

## ప్రజావాణి కార్యక్రమం మంగళవారంకు వాయిదా

**... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

కుమ్రం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త :



ప్రతీ సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఈనెల 21 సోమవారం నిర్వహించ వలసిన ప్రజావాణి కార్యక్రమాన్ని అనివార్య కారాణాల వలన ఈనెల 22 మంగళవారంకు వాయిదా వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని తెలిపారు.

## రెండవ టెట్ నమూనా పరీక్షకు విశేష స్పందన

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కోనేరుచారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన రెండవ టెట్ నమూనా పరీక్షకు విశేష స్పందన లభించినట్లు ట్రస్టు నిర్వాహకులు తెలి పారు. ముందుగా టెట్ నమూనా పరీక్ష పత్రాలను ట్రస్టు నిర్వాహకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెట్ నమూనా పరీక్షలను అభ్యర్థులు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్ణచందర్‌రావు, రవి, రమేష్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నబాహు సాటే చేసిన సేవలు ఆదర్శనీయం

జైనూర్,ప్రభాతవార్త :



లోక్ సాహిరి సాహిత్య సామ్రాటన అన్నాబాహుసాటే చేసిన సేవలు ఆదర్శనీయమని లక్ష్మణ్‌యాదవన; జంగాం సర్పంచ్ శ్యామ్‌రావు అన్నారు. మండలంలోని జంగాం పంచాయతీలో ఆదివారం అన్నాబాహుసాటే 103వ జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం జంగాంలో అన్నబాహుసాటే విగ్రహ ప్రతిష్టాపనకు వారు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆనాటి కాలంలో అన్న బాహుసాటే చేసిన సేవలను స్పూర్తిగా తీసుకొని ప్రజల ముందుకు వెళ్లాలని ఆయన ఆశయ సాధన కోసం కృషిచేయాలని అన్నారు. భావితరాల తెలిసే విధంగా ఇలాంటి జయంతి కార్యక్రమాలు నిర్వహించాలని వ ఆరు కోరారు. ఈ కార్యక్రమంలో మాంగ్ సమాజ్ కొమురం భీం జిల్లా అధ్యక్షులు పుల్లారే విజయ్‌కుమార్, గౌరవ అధ్యక్షులు మావాలే దత్త, జిల్లా ఉపాధ్యాక్షులు ఘటే రామారావు, మోరే శివాజి, చంద్రకాంత్ సవంతి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణంలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో తిప్పాపూర్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహానికఇ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార, ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి, నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు, యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన సంస్కరణ కర్త రాజీవ్‌గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చిలుక రమేష్, పాత సత్యలక్ష్మి, సంగ స్వామి యాదవ్, ముడికె చంద్రశేఖర్, కనికరపు రాకేష్, నీలం గురవయ్య, సూగూరి లక్ష్మీనాగభూషణం, నాగుల రాము, కూర దేవయ్య, నాగుల విష్ణు, తూము సంతోష్, అక్కనపెల్లి నరేష్, లింగంపల్లి కిరణ్, బైరగోని చిరంజీవి, నాగుల మహేష్, గడ్డం రేణుక, పందిర్ల దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్మికుల నూతన కమిటీ సమావేశం

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడలో ఏఐటీయుసి ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజన్న సిరిసిల్ల కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల మిషన్ భగీరథ కార్మికులు ఏఐటియుసిలో చేరారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, అధ్యక్షులు అజ్జా వేణు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ప్రతి ఇంటికి సురక్షితమైన మంచినీటిని అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీథ పేరుతో మహోత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ఈ మిషన్ భగీరథ లక్ష్య సాధన కోసం అహర్నిశలు పనిచేస్తున్న మిషన్ భగీరథ కార్మికులకు కాంట్రాక్టర్లచే కాకుండా నేరుగా ప్రభుత్వమే వారి జీతాలు చెల్లిస్తూ ప్రభుత్వక ఆరినమకులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.

## శివక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

**- డిపో మేనేజర్ ప్రతిమరెడ్డి**

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ప్రముఖ శివక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ప్రతిమరెడ్డి తెలిపారు. ప్రతీ శని, సోమవారాలు దిలావర్‌పూర్ మండలంలో గల ప్రముఖ శివక్షేత్రం కదిలి పాపహరేశ్వరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ పేర్కొన్నారు. నిర్మల్ నుంచి కదిలికి చార్జి రూ.30 లు ఉండగా, అలాగే ఏదైనా శివ క్షేత్రానికి బస్సు కావాలనుకునే వారు 30 మంది భక్తులు ఉంటే బస్సు తప్పకుండా ఇవ్వబడుతుందని ఆమె తెలిపారు. మరింత సమాచారం కొరకు నిర్మల్ బస్‌స్టేషన్ ఫోన్ నంబర్ 7382842265కు ఫోన్ చేయాలని ఆమె అన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# మంథని మధూకర్ మృతికేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి

మంథని - ప్రభాతవార్త

మంథని మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన మంథని మదూకర్ హత్యకేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని ఈ కేసులో నిందితులను ఇంతవరకు అరెస్టు చేయలేదని దీనిని కొంతమంది ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని దళితహక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి మారుపాక అనిల్ డిమాండ్ చేశారు. ఆదివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో మంథని మదూకర్ తల్లిదండ్రులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖానాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబానికి చెందిన మంథని మదూకర్‌ను 2017లో హత్యచేయగా కొంతమంది దీనిని ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని ఆయన అన్నారు. మంథని మదూకర్ హత్యకేసులో సంబంధం ఉన్న ఎంతటివారైనను వెంటనే పోలీసులు అరెస్టు చేసి వారిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ హత్యకేసులో హైకోర్టు ఈనెల 31లోపు రీకౌంట్ దాఖాలు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించినప్పటికి జిల్లా అధికారులు ఈ కేసులో విషయంలో ఏలాంటి చర్యలు తీసుకోవటం లేదని ఆయన అన్నారు. మధూకర్ ఆత్మహత్య చేసుకున్నాడని కొంతమంది కేసును తప్పుద్రోవ పట్టిస్తున్నారని ఆత్మహత్య చేసుకుంటే ఒంటిపైన గాయాలు ఎందుకు ఉన్నాయని ఆయన ప్రశ్నించాడు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి నిజంగా దళితులపైన ప్రేమ ఉంటే మంథని మదూకర్ హత్యకేసులో నిందితులను గర్తించి కఠినంగా శిక్షించి ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ నాయకుడు కొవూరిరాజలింగు పాల్గొన్నారు.

## కెసిఆర్ బహిరంగ సభకు తరలి వెళ్లిన నేతలు

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 20 ప్రభాతవార్త

సూర్యాపేటలో ఆదివారం జరిగిన ముఖ్యమంత్రి కెసిఆర్ భారీ బహిరంగసభకు నేరేడుచర్ల నుండి బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. నేరేడుచర్ల పట్టణం, మండలంలోని అన్నిగ్రామాల నుండి సూర్యాపేటలో జరిగిన ముఖ్యమంత్రి కెసిఆర్ పాల్గొనే ప్రగతి నివేదన బహిరంగ సభకు వివిధ వాహనాల నుండి భారీగా తరలి వెళ్లారు. సూర్యాపేటకు వెళ్లిన వారిలో నేరేడుచర్ల పట్టణ, మండల అధ్యక్షులు చలాశ్రీలతారెడ్డి, అరిబండి సురేష్‌బాబు, మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, ఎంపిపి లకుమ్ల జ్యోతిభిక్షం, జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షులు తాళూరి లక్ష్మీనారాయణ, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మండల రైతు సమన్వయసమితి కన్వీనర్ కొణతం సత్యనారాయణరెడ్డి, గ్రంథాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎల్లబోయిన లింగయ్య, చిత్తలూరు పెదసైదులు, సహకారసంఘం చైర్మన్లు శాఖమూరి శ్రీకాంత్, అనంత శ్రీనివాస్‌గౌడ్, మునిసిపల్ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సహకార సంఘం డైరెక్టర్లు, మార్కెట్ కమిటి డైరెక్టర్లు,వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

# 22న నిర్వహించే ఆలేరు నియోజకవర్గ స్థాయి సదస్సును జయప్రదం చేయండి

**-ఆలేరు నియోజకవర్గ సదస్సు యొక్క కరపత్రం విడుదల**

రాజాపేట ప్రభాతవార్త:

దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 22న ఆలేరు పట్టణంలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో ఆలేరు నియోజకవర్గస్థాయి సదస్సు సందర్భంగా రాజాపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాజాపేట మండలం రఘునాథపురం, కాల్వపల్లి, బసంతపురం గ్రామంలలో కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా గ్రామాలలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న దివ్యాంగుల సమస్యల పరిష్కారం కొరకు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నిరంతరం కృషి చేస్తుందని, అందులో భాగంగానే నియోజకవర్గ సదస్సు నిర్వహిస్తున్నామని వారు అన్నారు. ఈ సదస్సులో దివ్యాంగుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తామని, సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం కొరకు ఈ నియోజకవర్గ స్థాయి సదస్సు ఉపయోగపడుతుందని వారు అన్నారు. ఈ సదస్సుకు నియోజకవర్గంలోని దివ్యాంగులు వందల సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయవలసిందిగా వారు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత, ఎన్‌పిఆర్‌డి జిల్లా నాయకులు ఐరేని నవీన్‌కుమార్, మండల నాయకులు ఎలగందుల శ్రీను, ఉట్కూరి శ్రీనివాస్‌రెడ్డి, పోటీ కోణం సంతోషం, ఎస్.ప్రశాంత్, శ్రీరాముల బాలమణి, నర్సింగం, గాలయ్య, రాచకొండ స్వప్న, పిల్లలమర్రి ఆంజనేయులు, దొబ్బాల గణేష్, వడ్లకొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ జయంతి పురస్కరించుకుని కాంగ్రెస్ ఘన నివాళులు

మోత్కూరు, ప్రభాతవార్త :


ఆదివారం మోత్కూరులో మాజీ ప్రధాన మంత్రి భారతరత్న రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ దేశంలో మొట్టమొదట టెక్నాలజీని ప్రవేశపెట్టిన ఘనత రాజీవ్‌గాంధీదేనని అన్నారు. ఈ స్థాయిలో కంప్యూటరైసేషన్ ఇంకా ఈరోజు ఈ స్థాయిలో మొబైల్ టెక్నాలజీ ఉపయోగిస్తున్నారంటే దానికి రాజీవ్ గాంధీ వేసిన పునాదే కారణమని, అదేవిధంగా ఈ దేశ భవిష్యత్తులో అందరికి భాగస్వామ్యం



ఉండాలని ఓటింగ్ హక్కుని 18 ఏండ్లకు తగ్గించిన ఘనత కూడా రాజీవ్ గాంధీకే దక్కుతుందని, యువతను అన్ని రంగాల్లో కూడా ముందుకు తీసుకెళ్లాలన్న ఉద్దేశంతో తో ఓటు హక్కు కల్పించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుల సురేష్, గుండు శ్రీను, వల్లపు సమ్మయ్య, ఆలకుంట్ల రాజు, శ్రీరామ్, మచ్చగిరి పాల్గొన్నారు..

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ జయంతి కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆలేరు ఇంచార్జ్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ క్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, కాంగ్రెస్ అధ్యక్షులు యాసా లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బీ.పద్మపాపాయ్య, నాయకులు ఎం.సిద్దులుగౌడ్, కే.హనుమంత్‌గౌడ్, బత్తిని ఉప్పలయ్య, సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, పీఏసీఎస్ అధ్యక్షులు జిల్లాల శేఖర్‌రెడ్డి, నాయకులు కందడి అనంతరెడ్డి, డీగోజు నర్సింహచారి, పరకాల అంజయ్య, పైళ్ల దామోదర్‌రెడ్డి, మల్లేశం, ఎద్దు వెంకన్న, రంగా స్వామి, తదితరులు ఉన్నారు.

# ఈజీహెచ్ఎస్ 108లో ఉద్యోగ అవకాశాలు

మోత్కూరు ప్రభాతవార్త:

108 మోత్కూరు నూతన వాహనంపై అత్యవసర సేవలందించడానికి ఈఎంటీ(ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్) పోస్టులకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా మేనేజర్ మండల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈఎంటీ ఉద్యోగానికై సైన్స్ గ్రూపులో డిగ్రీ(డిప్లొమా ఇన్ ఈఎంటీ, బీఎస్సీ బైపిసి), ఎస్ఎస్‌సీ పూర్తి చేసి ఎంఎం చేశారు. ఎస్ఎస్‌సి పూర్తి చేసి ల్యాబ్ టెక్నిషియన్ చేసిన 30 సంవత్సరాలలోపు ఉన్నవారు అర్హులని, ఎంపికైన వారికి ట్రెనింగ్(శిక్షణ కాలం) 45 రోజులు ఉంటుందన్నారు. ఈనెల 22 మంగళవారం భువనగిరి జిల్లా ఆసుపత్రి 108 కార్యాలయం నందు ఉదయం 10 గంటలకు సంప్రదించగలరని, అర్హులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫకెట్‌లతో పాటు ఒక సెట్ జిరాక్స్‌తో రాగలరని, వివారలకు 9985226582,8008935522 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## మృతురాలు కుటుంబానికి బియ్యం సాయం చేసిన శ్రీనివాస గౌడ్

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మడలం నెమిల గ్రామంలో ఇటీవల బూడిద మల్లమ్మ మరణించగా ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యంను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల మమత రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు మయకోటి రాజు, ఉపాధ్యక్షులు గవ్వల అనిల్, పోచంగల అశోక్, పరశురాములు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చేతి సంచులు పంపిణీ

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 20 ప్రభాతవార్త




పర్యావరణ పరిరక్షణలో భాగంగా నేరేడుచర్ల మున్సిపాల్టీకేంద్రంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం చేతి సంచలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి, క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచులను నిషేధించాలని, ఆరోగ్యంపై ప్రజలు శ్రద్ధ వహించాలని, మానవాళి మనుగడకు, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి చేతి సంచులను ఉపయోగించాలని కోరారు. ప్లాస్టిక్ సంచులను ఉపయోగించుకుండా చేతిసంచులను వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ కార్యదర్శిజిలకర రామస్వామి, లయన్ ఎంజెఎఫ్ కట్ల శ్రీనివాసరెడ్డి, లయన్స్‌క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

## శేఖర్ కుటుంబానికి ప్రకటించిన సహాయాన్ని అందించాలి

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 20 ప్రభాతవార్త

ఇటీవల నేరేడుచర్లలో విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన వంగోజు శేఖర్‌బాబు కుటుంబానికి ప్రకటించిన సహాయాన్ని అందించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా నియోజకవర్గ కన్వీనర్ వాస పల్లయ్య మాట్లాడుతూ విద్యుత్ షాక్‌కు గురై మరణించిన వంగోజు శేఖర్‌బాబు కుటుంబానికి తక్షణమే నేరేడుచర్ల మున్సిపాల్టీ హుజూర్‌నగర్ కార్మిక విభాగానికిచెందిన పచ్చిపాల ఉపేందర్ ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక సహాయం, బిసి బంధు, ఇనూరెన్స్ రూ.5లక్షలు, శాంతినగర్‌లో ఇస్తానన్న ఆటోనగర్‌కు చెందిన షాప్, మున్సిపాల్టీ తరపున రూ.2లక్షలు వెంటనే ఆ కుటుంబానికి అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిరుపేదల గుడిసెల కమిటి వాస కరుణాకర్, సయ్యద్ హుస్సేన్, మాలాంబి, మల్లేశ్వరి, మరియమ్మ, దుర్గమ్మ, పావని, సైదాబి, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 20 ప్రభాతవార్త

స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని ఆదివారం నేరేడుచర్లలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ చిన్న వయసులోనే ప్రధాన మంత్రి పదవి చేపట్టి భారతదేశాన్ని ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా ఇంటర్‌నెట్‌ను భారతదేశానికి పరిచయం చేసి యువతను, దేశాన్ని ముందుకు తీసుకొచ్చిన ఘనత రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్లు సురేష్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, పాండునాయక్, ఇనపాల పిచ్చిరెడ్డి, జంగిలి వెంకటేశ్వర్లు, ఖాదర్‌ఖాన్, మచ్చ శ్రీను, గజ్జల కోటేశ్వరరావు, సైదా నాయక్, బారీ సోమయ్య, కొప్పుల శ్రీను, జానీ, శ్రీరాములు, మచ్చ వెంకన్న, మట్టయ్య, సతీష్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సూర్యపేటలో బిసి సంక్షేమ సంఘం సమావేశం

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 20 ప్రభాతవార్త

ఈనెల 21న సోమవారం ఉదయం 10గంటలకు సూర్యపేటలోని డాక్టర్ రామూర్తి క్లినిక్ హాస్పటల్ పైభాగంలోబిసి సంక్షేమ సంఘం జిల్లా కమిటి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కన్వీనర్ ధూళిపాల ధనుంజయ నాయుడు ఆదివారం తెలిపారు. ఈ సమావేశానికి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, జిల్లా ఇంఛార్జ్ మోదేపల్లి కృష్ణమాచార్యులు హాజరవుతారని, ఈ సమావేశానికి సంక్షేమ సంఘం బాధ్యులు, యువజన విద్యార్థి మహిళ విభాగం బాధ్యులందరు హాజరు కావాలని ఆయన కోరారు.

# ప్రగతి నివేదన సభకు బయల్దేరిన బిఆర్ఎస్ శ్రేణులు

**జాజిరెడ్డిగూడెం 20 ప్రభాతవార్త**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే ప్రగతి నివేదన సభకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి భారీ సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు ఆదివారం బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గుండగాని సోమేష్‌గౌడ్, జిల్లా నాయకులు ఉపేందర్, పిఏసిఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, దేవాలయ చైర్మెన్ విద్యాసాగర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు సునిత రామలింగయ్య, ఉషారాణి నాగరాజు, వెంకటమ్మ, నరేష్, శ్రీనివాస్, ప్రభాకర్, లింగయ్య, పెద్దులు, భిక్షం, రేణుక, గోవర్ధన్, సైదులు, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

జాజిరెడ్డిగూడెంలో : సూర్యాపేటలో నిర్వహించే సిఎం కెసిఆర్ సభకు బిఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ ఆధ్వర్యంలో జాజిరెడ్డిగూడెం



నుండి భారీ సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు, కాక్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉషారాణి నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు హరిప్రసాద్, నాయకులు మల్లయ్య, సురేష్, సోమిరెడ్డి, కె.మల్లయ్య, నాగరాజు, యాదయ్య, శ్రీకాంత్, నర్సయ్య, కృష్ణ, యాదగిరి, వెంకన్న, లింగమల్లు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

**తిరుమలగిరి 20 ప్రభాతవార్త**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే ప్రగతి నివేదన సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పాల్గొని వివిధ కార్యాలయాలు మెడికల్ కాలేజీ, కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, ఇంటిగ్రేటేడ్ మార్కెట్ కార్యాలయాలు ప్రారంభించడానికి వస్తున్న తరుణంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కాంగ్రెస్ నాయకులను ముందుస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, పట్టణ



అధ్యక్షుడు పేరాల వీరేష్, జమ్మిలాల్, కందుకూరి అంబేద్కర్, అమరేందర్‌రెడ్డి, ఉపేందర్, విశ్వేశ్వర్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

## సూర్యాపేటకు తరలివెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

**తిరుమలగిరి 20 ప్రభాతవార్త**

సూర్యాపేటలో జరిగే ప్రగతి నివేదన సభకు తిరుమలగిరి మార్కెట్ చైర్మెన్‌తో సహా పలువురు బిఆర్ఎస్ నాయకులు బయల్దేరి వెళ్లారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, ఇంటిగ్రేటేడ్ మార్కెట్ సిఎం కెసిఆర్ ప్రారంభించి అనంతరం ప్రగతి నివేదన సభలో పాల్గొన్నారు. సభకు తరలివెళ్లిన వారిలో మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి



సతీష్‌కమార్, కందుకూరి లక్ష్మయ్య, బత్తుల శ్రీను, బర్ల వెంకన్న, నర్సయ్య, యాదగిరి, రోషయ్య, బిఆర్ఎస్ నాయకులు తదితరులు వెళ్లారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

**ఆలేరు, ఆగస్టు 20, ప్రభాతవార్త:**



భారతరత్న భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు పురస్కరించుకొని ఆదివారం స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పోరల సతీష్ ఆద్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నీలం వెంకటస్వామి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి అంగడి ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ జనరల్ సెక్రటరీ కర్రె అజయ్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అద్యక్షులు ఉట్కూరి సురేస్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పర్రె రమేష్, పటేల్ గూడెం గ్రామశాఖ అద్యక్షులు బండ్రు జహంగీర్, శివాలాల్ తండా గ్రామశాఖ అద్యక్షులు నరేష్ నాయక్, బరిగే శ్రీనివాస్, గుండె నాగరాజు, ఎండీ మగ్బుల్, యూత్ కాంగ్రెస్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాసుల బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాను బాగా వాడుకోవాలి

**ఎమ్మెల్యే చంద్రు లమని**

ఆలేరు, ఆగస్టు 20, ప్రభాతవార్త: బీజేపీ కార్యక్రమాలు నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను మంచి పనుల ప్రచారానికి సోషల్ మీడియా వీరివీరిగా ఉపయోగించుకోవాలని కర్ణాటక ఎమ్మెల్యే డాక్టర్ చంద్రు లమాని కోరారు. ఆదివారం పట్టణ కేంద్రంలో స్థానిక ఏఎన్నార్ గార్డెన్‌లో ఎమ్మెల్యే ప్రవస్ యోజన కార్యక్రమంకు బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ అధ్యక్షులు ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంకు హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సోషల్ మీడియా కన్వీనర్లు, బూత్ స్థాయి నాయకులు బీజేపీ పార్టీకి బలోపేతం కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదగాని హరిశంకర్‌గౌడ్, పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, దాసరి మల్లేశం, బీజేపీ రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు ఉట్కూరి అశోక్‌గౌడ్, యం. సుభాష్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి పిసరి తిరుమల్‌రెడ్డి, ఆలేరు పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి నివేదన సభకు తరలివెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

**నూతనకల్ 20 ప్రభాతవార్త**



సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన ప్రగతి నివేదన సభకు ఆదివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల నుండి బిఆర్ఎస్ నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. సభకు తరలివెళ్లిన వారిలో ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జడ్పిటిసి కందాల దామోదర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్‌గౌడ్, వైస్ ఎంపిపి జక్కి పరమేష్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బిక్కి బుచ్చయ్య గౌడ్, వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామశాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తలేకే ఇండ్ల స్థలాల పట్టాలు

**ఆలేరు, ఆగస్టు 20, ప్రభాతవార్త:**



ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్‌పేటలో 71, 75 సర్వే నెంబర్లలో 2.04 ఎకరాల ప్రభుత్వ భూమిలో 140 మంది దరఖాస్తులు చేసుకున్నారు. 77 మందిని ఎంపిక చేయగా 44 మంది లబ్ధిదారులకు ఆదివారం స్తానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రబుత్వ విప్ గొంగిడి మహేందర్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే ఇండ్ల నివాస స్థలాల పట్టాలు అందజేశారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వట్టిపల్లి సిద్దిరాజు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు సర్వేలు చేయకుండా బీఆర్ఎస్ కే అందజేశారని పేర్కొన్నారు. ఒకే కుటుంబానికి ఇద్దరికి పట్టాలు ఇవ్వడం ఏంటి అని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకాలన్ని పార్టీ వర్గాలకే చెందుతున్నాయని సామాన్యులకి పేదవారికి అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## అక్రమ అరెస్టులు చేయడం అప్రజాస్వామికం

**జాజిరెడ్డిగూడెం 20 ప్రభాతవార్త**



అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం అప్రజాస్వామికమని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ కుమార్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ విద్యారంగ సమస్యలు పరిష్కరించలేదని పర్యటన దృష్ట్యా ముందస్తు అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు. విద్యారంగాన్ని విస్మరిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర డిగ్రీ ఎయిడెడ్ కళాశాలను ప్రభుత్వం డిగ్రీ కళాశాలగా ప్రకటించి ప్రతి మండల కేంద్రానికి ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల నియోజకవర్గానికి డిగ్రీ కళాశాల, సూర్యాపేట జిల్లాకు ఒక మహిళ యూనివర్సిటిని, వ్యవసాయ కళాశాల పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న సూర్యాపేట జిల్లా డిఈఓ అశోక్‌ను సస్పెండ్ చేయాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు.

## ఘనంగా మహా సౌరయాగం

**జాజిరెడ్డిగూడెం 20 ప్రభాతవార్త**



మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలోని అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో ఆదివారం మహా సౌరయాగం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున స్వామి వారికి అభిషేకం అలంకరణ నిర్వహించారు. అనంతరం మహా సౌరయాగం నిర్వహించారు. అధిక సంఖక్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకులు కాకులారపు జనార్ధన్‌రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

**తిరుమలగిరి 20 ప్రభాతవార్త**

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79వ జయంతిని తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలామాల వేసి నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ యువతకు ఆదర్శప్రాయుడని భారతదేశంలో ఐటి రంగానికి పునాదులు వేసి సరికొత్త భవిష్యత్తుకు నాంది



పలికిన మహా నేత అని కొనియాడారు. ప్రతి ఒక్కరు ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్, కార్యనిర్వహణ అధ్యక్షులు జమ్మిలాల్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, జిల్లా కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మెన్ హాఫీజ్, కౌన్సిలర్ భాస్కర్, పిఏసిఎస్ డైరెక్టర్ రంజి, కాంగ్రెస్ నాయకులు రామోజీ, మల్లయ్య, కె.మల్లయ్య, రాములు, లింగయ్య, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి,ఈటెల రాజేందర్‌ను కలిసిన బిజెపి నాయకులు రవీందర్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి,ఎలక్షన్ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బిజెపి సీనియర్ నాయకులు.రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం బిజెపి జగిత్యాల నియోజకవర్గ ఇంఛార్జీ ముదిగంటి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు,కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని,ఎలక్షన్ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించిన బిజెపి సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు-లక్ష్మి.రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి జగిత్యాల నియోజకవర్గంలో జరుగుతున్న పార్టీ సమస్యలపై వారితో చర్చించారు.అనంతరం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల గడ్డతో నాకు ఎనలేని అనుబంధం అని గుర్తు చేశారు.నా శిష్యులు ముదిగంటి జితేందర్‌రెడ్డి ఎసిఎస్ రాజు కానీ నమ్మిన సిద్ధాంతం కోసం 1980 నుంచి పనిచేస్తున్నాం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ కౌన్సిల్ ఎసిఎస్ రాజు, నారెంధుల శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, వేముల పోచమల్లు, సీనియర్ నాయకులు సిపెల్లి రవీందర్, లింగంపేట శ్రీనివాస్, చిటి



శేఖర్‌రావు, ఆముద రాజు, బదేశంకర్, మాడిశెట్టి మల్లేశం, విద్య తకుర్, గట్టిపెల్లి జ్ఞానేశ్వర్, నారాయణరెడ్డి, రాధ కిషన్, బిట్టు, సంతోష్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంథనికి చేరుకున్న బిజెపి అస్సాం ఎమ్మెల్యే



**మంథని - ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ చేపట్టిన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒక్కొక్క బిజెపి ఎమ్మెల్యే పర్యటిస్తున్న సందర్భంలో మంథని నియోజకవర్గానికి అస్సాం రాష్ట్ర బిజెపి ఎమ్మెల్యే సుశాంత్ మంథనికి తాత్కాలిక ఇంచార్జీగా ఆదివారం చేరుకున్నారు. కాగా బిజెపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సుశాంత్‌కు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునిల్‌రెడ్డి,, జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్, జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతికుమార్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ ఎడ్ల సదాశివ్, బిఎస్‌పి నియోజకవర్గం ఇంఛార్జీ చిలువేరి సతీష్‌కుమార్, నాయకులు ములుమూర్ శ్రీనివాస్, అమ్ము శ్రీనివాస్, పెయ్యల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసియా యూనివర్సిటీ స్థాయి పోటీల్లో విజయం సాధించిన ధర్మపురి క్రీడాకారిణి

**- షార్జాలో రెపరెపలాడిన భారత్ దేశ జెండా**

**ధర్మపురి,ప్రభాతవార్త :** షార్జాలో కొనసాగుతున్న ఆసియా యూనివర్సిటీ స్థాయి చాంపియన్‌షిప్ పోటీలో పవర్ లిఫ్టింగ్ విభాగంలో పాల్గొన్న ధర్మపురికి చెందిన రంగు విరంచి స్వప్నిక విన్నర్‌గా నిలిచి బంగారు పతకాన్ని సాధించింది.ఈ నెల 16న షార్జాలో ఆసియా చాంపియన్‌షిప్ స్థాయి పోటీలు ప్రారంభం కాగా ఇట్టి పోటీలో పవర్ కేవలం ఆరుగురు క్రీడాకారిణిలు మాత్రమే ఇట్టి పోటీల్లో పాల్గొనే అర్హత సాధించగా అందులో ధర్మపురికి చెందిన విరంచి స్వప్నిక ఒకరు.గత కొన్ని సంవత్సరాల నుండి వెయిట్ లిఫ్టింగ్ పవర్ లిఫ్టింగ్ విభాగంలో రాణిస్తున్న స్వప్నిక గతంలో రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని విజయాలు సాధించి పతకాలు సాధించింది.ఆసియా యూనివర్సిటీ ఛాంపియన్ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు కొద్ది రోజుల క్రితం షార్జా వెళ్లిన విరంచి స్వప్నిక ఆదివారం జరిగిన పవర్ లిఫ్టింగ్ విభాగానికి సంబంధించి పోటీలో పాల్గొని మొదటి స్థానంలో నిలిచింది.సప్నిక విజయం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు పలువురు అభినందనలు తెలియజేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు.అలాగే చిన్నతనం నుండి ఆమెను ప్రోత్సహిస్తున్న ఆమె తల్లిదండ్రులు రంగు వెంకటరమణ,శ్రీలతలతో పాటు ఆమెకు శిక్షణ ఇస్తున్న మగ్గిడి కళాశాల ఫిజికల్ డైరెక్టర్ రాజేంధర్‌లను స్థానికులు అభినందించారు.



## కర్ణాటక ఎమ్మెల్సీకి ఘన స్వాగతం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎమ్మెల్యే ప్రవాస యోజన కార్యక్రమంలో భాగంగా జగిత్యాల నియోజకవర్గంలో 8 రోజుల పర్యటన నిమిత్తం జగిత్యాలకు విచ్చేసిన కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్సీ బిజి పాటిల్‌కు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి ప్రవీణ్,జగిత్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మదన్మోహన్‌లు శాలువాతో సంతరించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి,సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్‌కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దెల గంగరాజు,జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి అనిల్,బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముద్దు రామకృష్ణయ్య విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే హామీ

**- రూ.1 లక్ష ప్రకటన**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ ముద్దుబిడ్డ గత 60 సంవత్సరాలు క్రితం జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్ (గత మల్టీపర్పస్ హైస్కూల్) ప్రధానాచార్యులు,గొప్ప మేధావి,శాస్త్ర సాంకేతిక రంగ సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్న ఆ రోజుల్లోనే తన అసమాన ప్రతిభతో విద్యార్థుల సౌకర్యాల కోసం ఎన్నో మౌళిక నూతన విద్యా సదుపాయాలు కల్పించి,పాఠశాలల్లో విద్యాబోధన ఇలాగే ఉండాలని నిరూపించిన మహానుభావులు,విద్యార్థులు ప్రపంచ ప్రఖ్యాతి పొందుటకు కృషి చేసిన స్వర్గీయ ముద్దు రామకృష్ణయ్య చిరస్మరణీయులు.స్థానిక ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ముద్దు రామకృష్ణయ్య మెమోరియల్ సేవా సదన్ (ట్రస్టు) ప్రధాన కార్యదర్శి శివ్‌శంకర్ ఆధ్వర్యంలో సభ్యులంతా కలిసి ఓల్డ్ హైస్కూల్‌లో ముద్దు రామకృష్ణయ్య విగ్రహం ఏర్పాటు చేయవలసిందిగా కోరగా,వారు సత్వరమే స్పందించి రూ.1 లక్ష రూపాయలతో విగ్రహం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.డా.సంజయ్‌కుమార్ మాట్లాడుతూ ముద్దు రామకృష్ణయ్య మా తండ్రి గారికి విద్య నేర్పించిన గురువు కావడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని,అంతే కాకుండా చాలా అదృష్టంగా భావిస్తున్నానని,అంతే కాకుండా మా ప్రభుత్వం వీరి జీవిత చరిత్రను 8వ తరగతి తెలుగు వాచకంలో పాఠ్యాంశంగా చేర్చడం జరిగిందని అన్నారు.గత 2009 సంవత్సరాల్లో ఓల్డ్ హైస్కూల్ (గత మల్టీపర్పస్ హైస్కూల్)లో



ముద్దు రామకృష్ణయ్య గారి విగ్రహం ఏర్పాటు చేయగా కొన్ని మాసాల క్రితం ధ్వంసం చేయబడినది.ఈ కార్యక్రమంలో ఎర్ర తిరుపతయ్య,గైని లచ్చన్న,కాలగిరి బాపురెడ్డి, ఎలిమిల్ల సత్తయ్య,పూటూరి గౌరిశంకర్, లక్ష్మీకాంతారావు, దేవరశెట్టి జనార్ధన్,కప్పల చంద్రమౌళి,రాధాకిషన్,దువ్వాసి శ్రీహరి, ఈశ్వరయ్య, ఆవారి కైలాసం, హనుమండ్లు, ప్రభాకర్, మిసాక్ అహ్మద్, ఎనుగుర్తి ప్రసాద్, సూరజ్ శివ్‌శంకర్, ప్రధాన కార్యదర్శి పితాజీ ముద్దు రామకృష్ణయ్య మెమోరియల్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సాయుధ బలగాలకు అన్న, చెల్లెలు ఎంపిక

**వీణవంక, ప్రభాత వార్త:** కేంద్ర ప్రభుత్వ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఆదివారం ప్రకటించిన ఫలితాల్లో వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలోని ఒకే కుటుంబానికి చెందిన పోతుల శ్రావణ్ సిఐఎస్ఎఫ్‌కు, పోతుల





స్రవంతి సిఆర్‌పిఎఫ్ కు ఎంపికయ్యారు. కాగా వీరిద్దరూ అన్న, చెల్లెలు కావడం విశేషం. వీరిని గ్రామస్థులు అభినందించారు.

## అవినీతికి పాల్పడ్డ సెస్ సిబ్బంది సస్పెన్షన్

**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి సెస్ పరిధిలో గతంలో జరిగిన అవినీతి, అక్రమాలలో భాగంగా పలువురు అధికారులను, సిబ్బందిని సస్పెండ్ చేస్తూ సెస్ ఎండి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. చందుర్తి సెస్ ఏఈగా పని చేసిన స్రవంతి, లైన్ ఇన్స్పెక్టర్ బ్రహ్మంతోపాటు పలువురు లైన్‌మెన్‌లను, అసిస్టెంట్ లైన్‌మెన్‌లను సస్పెండ్ చేశారు. రుద్రంగి లైన్‌మెన్‌గా పని చేసిన రాజశేఖర్, లింగంపేట లైన్‌మెన్ రవీందర్, సనుగుల అసిస్టెంట్‌లైన్‌మెన్ దేవయ్య, మల్యాల అసిస్టెంట్ లైన్మెన్ రమేష్‌తోపాటు తిరుపతిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. గతంలో పని చేసిన పాలక వర్గంలో భారీగా అవినీతి అక్రమాలు జరిగాయని, వీటిపై ప్రస్తుత నూతన పాలక వర్గం ప్రత్యేక దృష్టి సారించి, ఇందుకు సహకరించిన అధికారులను, సిబ్బందిని విచారణ జరిపి, సస్పెండ్ చేశారు. ఇప్పటికే మల్యాలలో పని చేసిన రాజు, చందుర్తి సెస్ కార్యాలయంలో పని చేసిన జూనియర్ అసిస్టెంట్ కార్తీక్‌ను కూడా సస్పెండ్ చేశారు. ఏది ఏమైనా సెస్ గతంలో జరిగిన అవినీతిని బయటకు తీస్తూ సహకరించిన సిబ్బందిపై వేటు వేస్తున్నారు. ఈ విషయమైనా చందుర్తి సెస్ ఏఈ మహేష్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా, చందుర్తిలో గతంలో పని చేసిన, ప్రస్తుతం పని చేస్తున్న సిబ్బంది సస్పెన్షన్‌కు గురైనట్లు తెలిసిందని, తమకు సోమవారం రోజున అధికారికంగా ఉత్తర్వులు అందే అవకాశం ఉందని అన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు



**మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 20 :** దేశ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోమండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ భావితరాలకు బంగారు బాటలు వేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. దేశసంక్షేమం కోసం ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ చలిగంటి సంపత్, మీసా సత్యనారాయణ, రమాడి తిరుపతి, మండల కోఆర్డినేటర్ గసిగంటి సంపత్, మండల ప్రధాన కార్యదర్శి బాకార శ్రీనివాస్, కిసాన్ సెల్ అధ్యక్షుడు రామిడి తిరుమల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు కొండ్ర సురేష్, మర్రి ఓదెలు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వర పోరు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వర్గాపోరుతో ఘర్షణ ఆదివారం చోటు చేసుకోంది.ముస్తాబాద్ మండలంలో కొంత మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడంపై మండల అధ్యక్షుడు సమాచారం ఎందుకు లేదని చర్చతో ఘర్షణ తారస్థాయికి చేరింది.ఇరు వర్గాల నాయకులు కుర్చిలతో గోడవకు దిగడంతో రసాబాసా జరిగింది.

